




ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
22-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 201

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## క్యాబినెట్ లోకి రాములమ్మ!

భారీ ప్రక్షాళన దిశగా రేవంత్

మంత్రివర్గంలో మార్పులు

కొత్తగా ముగ్గురు ఎంట్రీ

ప్రభాత సూర్య తెలంగాణ బ్యూరో : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాజకీయంగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు.

2లో

## తెలుగు రాష్ట్రాల్లో రంజాన్ సందడి

ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు

హైదరాబాద్ ఈద్గాల ద్గా వద్ద ప్రత్యేక ఏర్పాట్లు



హైదరాబాద్,మార్చి21(ఆర్ఎన్ఎ): దేశవ్యాప్తంగా రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అల్లాహ్‌ను స్మరించుకుంటూ ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసారు.

2లో



## మొన్న భార్య ... నేడు భర్త ఆత్మహత్య

కరీంనగర్ టూటౌన్ ఎస్సై చంద్రశేఖర్ బలవన్మరణం

కరీంనగర్: కరీంనగర్ టూటౌన్ ఎస్సై చంద్రశేఖర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ నెల 18వ తేదీన చంద్రశేఖర్ భార్య దివ్య ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన చంద్రశేఖర్..



## జీవన్‌రెడ్డితో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి చర్చలు

పార్టీ మారే ఆలోచన విరమించుకోవాలని వినతి

పార్టీలో అవమానం జరుగుతుంటే ఎలా అని జీవన్ నిలదీత

భవిష్యత్ కార్యాచరణను నేడు చెబుతానన్న జీవన్ రెడ్డి



2లో

## గో సంరక్షకుడు చంద్రశేఖర్ మృతి

- ప్రమాదంలో చనిపోయాడన్న పోలీసులు
- హత్య చేశారంటూ స్థానికుల ఆందోళన
- జాతీయ రహదారి దిగ్బంధనం...ఉద్రిక్తత

2లో



## మొయినాబాద్ ఫామ్‌హౌజ్ సీజ్

అసైన్డ్ భూమిలో రోహిత్ రెడ్డి ఫామ్‌హౌజ్

రెవెన్యూ విచారణలో బాగోతం బట్టబయలు

# శ్రమ ఫలితం మాది... శిలాఫలకాలు మీవా?

## నర్మెట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మా శ్రమ ఫలితం

కాళేశ్వరంతో వ్యవసాయాన్ని పండగ చేశాం

సెంట్రల్ డ్రగ్ స్టోర్, జిల్లా జైలు, ఆయుష్ ఆస్పత్రి మేం నిర్మించాం

ఒక్కటంటే ఒక్క పనిచేయని రేవంత్

ప్రాంభోత్సవాలకు రావడం..రిబ్బన్ కట్ చేయడం మీ వంతా

మీడియా సమావేశంలో మండిపడ్డ ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట,ప్రభాత సూర్య :** సిద్దిపేట నియోజకవర్గానికి చేసిన ద్రోహం, నిధుల రద్దుపై ముఖ్యమంత్రి వివరణ ఇవ్వాలని స్తానిక ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. రేవంత్ ప్రారంభించబోయే అభివృద్ధి పనుల్లో ఏ ఒక్కటీ కాంగ్రెస్ ఇచ్చిందని లేదని.. అవన్నీ బీఆర్ఎస్ హయాంలో నిర్మించుకున్నవే అని తెలిపారు. శ్రమ ఫలితం మాది, శిలాఫలకాలు మీవా? అంటూ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఘాటు విమర్శలు చేశారు. సీఎం రేవంత్ ఆదివారం సిద్దిపేట పర్యటన నేపథ్యంలో పలు ప్రశ్నలు సంధించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మేం అసెంబ్లీలో చేసిన ఒత్తిడితోనే కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చిందని హరీశ్ రావు తెలిపారు. మా పోరాటం ఫలితంగానే ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా

2లో

## ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి నేడు సిఎం రేవంత్ ప్రారంభం

భారీగా ఏర్పాట్లు చేసిన వ్యవసాయాధికారులు

రైతుబంధు నిధులను కూడా విడుదల చేయనున్న సిఎం

సిఎం రాకతో నర్మెట్టలో భారీగా బందోబస్తు..ఏర్పాట్లు



**సిద్దిపేట,ప్రభాత సూర్య :** సిద్దిపేట జిల్లాలోని నర్మెట్ట వద్ద నిర్మించిన ఆధునిక ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ ప్రారంభం తెలంగాణ వ్యవసాయ రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవబోతోంది. సుమారు రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఫ్యాక్టరీ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగుకు కొత్త ఊపును ఇవ్వనుంది.

2లో

## దాడులతో దద్దరిల్లుతో పశ్చిమాసియా

ఇరాన్ అణు కేంద్రంపై వైమానిక దాడులు


నష్టం లేదని తెలిపిన ఇరాన్

అంతర్జాతీయ ఉల్లంఘనేనని ఆరోపణ


తీవ్ర రూపం దాలుస్తోన్న ఇరాన్ యుద్ధం

దాడులను తీవ్రతరం చేసిన ఇరాన్

హిందూ మహాసముద్రం పైకి బాలిస్టిక్ క్షిపణుల ప్రయోగం



**టెహ్రాన్,ప్రభాత సూర్య :** దాడులు, ప్రతిదాడులతో పశ్చిమాసియా దద్దరిల్లుతోంది. తాజాగా ఇరాన్‌లోని నతాంజ్ అణు శుద్ధి కేంద్రంపై అమెరికా, ఇజ్రాయెల్ మరోసారి దాడులకు పాల్పడినట్టు స్థానిక మీడియా సంస్థ తస్నిమ్ తెలిపింది. యుద్ధం ప్రారంభమైన తర్వాత నతాంజ్ అణు క్షేత్రంపై దాడులు చేయడం ఇది రెండోసారి.



## శ్రీవారిని దర్శించుకున్న చంద్రబాబు కుటుంబం

ఘనంగా స్వాగతించి, వేదాశీర్వచనం చేసిన పండితులు

వెంగమాంబ అన్నసత్రంలో భక్తులకు ఆహారం వడ్డింపు

ఎఐ ద్వారా దర్శనం సులువు చేసే చర్యలు

భక్తులను నేరుగా కలుసుకుని చర్చించి చంద్రబాబు

**తిరుమల,ప్రభాత సూర్య :** సీఎం చంద్రబాబు కుటుంబం తిరుమల శ్రీవారిని దర్శించుకుంది. మనవడు దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా శ్రీవారి సేవలో చంద్రబాబు కుటుంబం పాల్గొంది. ఆలయ మహాద్వారం వద్ద వారికి ఈవో, అర్చకులు ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు వేదాశీర్వచనాలు ఇచ్చి తీర్థప్రసాదాలను అందజేశారు.

# ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి నేడు సిఎం రేవంత్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

మార్చి 22న ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ ఫ్యాక్టరీ ప్రారంభం కానుంది. అదే రోజు రాష్ట్ర రైతులకు రైతు భరోసా నిధుల విడుదల కూడా జరగనుంది. ఈ రెండు కార్యక్రమాలు ఒకే వేదికపై జరగడం తెలంగాణ రైతాంగానికి శుభసూచకంగా భావించాలి. ఈ సందర్భంగా నర్మెటలో భారీ ఏర్పాట్లు చేశారు. సిఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల, పొన్నం తదితరులు పాల్గొంటారు. పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. రైతులకు దీర్ఘకాలిక ఆదాయం కల్పించే పంటగా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తోంది. ఈ నేపథ్యంలో నర్మెట్టలో అత్యాధునిక ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ యూనిట్ నిర్మించారు. సుమారు 62 ఎకరాల విస్తీర్ణంలో రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఫ్యాక్టరీ ఆధునిక సాంకేతికతతో రూపొందించారు. ప్రారంభంలో గంటకు 30 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో పనిచేసే ఈ మిల్లు భవిష్యత్తులో 120 మెట్రిక్ టన్నుల వరకు విస్తరించేలా రూపకల్పన చేశారు. ఈ ప్రాజెక్టు వేగంగా పూర్తికావడంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక పాత్ర పోషించారు. ఆయన తరచుగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల పురోగతిని సమీక్షించారు. అదే విధంగా జంగా రాఘవరెడ్డి నాయకత్వంలో ఆయిల్ ఫెడ్ అధికారులు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని రికార్డు సమయంలో పూర్తి చేశారు. ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా మార్చి 20 నుంచి 22 వరకు మూడు రోజులపాటు రైతు మేళా నిర్వహిస్తున్నారు. ఇందులో ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రభుత్వ పథకాలు, ఆయిల్ పామ్ సాగులోని మెలకువలపై రైతులకు ప్రత్యక్ష అవగాహన కల్పిస్తున్నారు. రైతులకు తక్షణ ఆర్థిక సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేయాలని నిర్ణయించింది. మొదటి విడతగా నర్మెట్టలో జరిగే కార్యక్రమంలో 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,590 కోట్లు నేరుగా జమ చేయనున్నారు. అనంతరం మరో 20 రోజుల తర్వాత రూ.2,650 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఏప్రిల్ నెలాఖరులోగా మిగిలిన రైతులకు కూడా నిధులు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తంగా రాష్ట్రంలో 1.50 కోట్ల ఎకరాలకు సంబంధించి సుమారు రూ.9,000 కోట్లు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. రైతులు వ్యవసాయరంగంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి .. ఆదాయం బాటలో నడవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రైతు మహోత్సవ మేళా కార్యక్రమాన్ని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో నిర్వహిస్తోంది. ఈ మేళాలో వ్యవసాయం, ఉద్యానం, పట్టుపరిశ్రమ, మత్స్యశాఖ, మార్క్‌ఫెడ్, విత్తనాభివృద్ధి సంస్థ, చేనేత జౌళి శాఖలతోపాటు విజయడైరీ, సాగు యంత్రాలతో 150 స్టాళను ఏర్పాటు చేశారు. సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, జనగామ, కరీంనగర్, హనుమకొండ, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మెదక్, వరంగల్, కామారెడ్డి జిల్లాల నుంచి 50 వేల మందికి పైగా పాల్గొంటున్నట్టు జిల్లా వ్యవసాయ అధికారిణి స్వరూపరాణి తెలిపారు.సోలార్ సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్ యాప్ ద్వారా పొలానికి నీరు అందించే పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. 'ఆటోపామ్' సంస్థ వారు ఫోన్‌ను వాడుతూ పంటకు నీరు అందించే సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చారు. బిందు సేద్యంలో పంటకు మందులను సైతం పంపవచ్చు. ఒకసారి ఏర్పాటు చేసుకుంటే పదేళ్ల పాటు వినియోగించుకోవచ్చని సంస్థ నిర్వాహకులు తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు ఆవిష్కరించిన సమీకృత వ్యవసాయ ప్రదర్శన ఇది. చిన్న, సన్నకారు రైతులకు ఎంతో లాభదాయకం. 2-3 ఎకరాలు భూమి ఉన్న రైతులు ఒకే పంట కాకుండా వరి, కందులు, మొక్కజొన్న, కూరగాయలు, ఆకుకూరలు, పశుగ్రాసం, కోళ్ల పెంపకం, పాడి పరిశ్రమ, చేపలు, గొర్రెలు, మేకల పెంపకం చేపట్టవచ్చు. రోజూ ఆదాయం పొందవచ్చని విద్యార్థిని శివాని తెలిపారు.

# జీవన్‌రెడ్డితో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి చర్చలు

(మొదటి పేజీ తరువాయి)

**జగిత్యాల, ప్రభాత సూర్య :** పార్టీ మారతానన్న కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్‌రెడ్డిని బుజ్జగించే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఆయనతో మంత్రులు శ్రీధర్ బాబు, లక్ష్మణ్, ఎమ్మెల్యే సత్యం భేటీ అయ్యారు. గంటకుపైగా సమావేశమయ్యారు. పార్టీలో గౌరవం దక్కడం లేదని ఈ సందర్భంగా మంత్రుల ముందు జీవన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అయితే సమస్య ఉంటే అధిష్టానంతో మాట్లాడుదామని, పార్టీ మారే ఆలోచన మంచిది కాదని సూచించారు. దీనికి జీవన్ రెడ్డి పెద్దగా స్పందించలేదు. ఈ భేటీ అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడారు. జీవన్‌రెడ్డి 4 దశాబ్దాలుగా పార్టీలో ఉన్నారని అన్నారు. ఆయనతో అనేక అంశాలు చర్చించినట్లు తెలిపారు. ఆయన ఆవేదనను పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ భేటీ అనంతరం జీవన్‌రెడ్డి మాట్లాడారు. తన నిర్ణయంలో ఎలాంటి మార్పు లేదన్నారు. పూర్తి వివరాలు రేపు వెల్లడిస్తానని చెప్పారు. కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీపై అసంతృప్తితో ఉన్న మాజీ మంత్రి, సీనియర్ నాయకులు జీవన్‌రెడ్డి పార్టీ మారుతారన్న ప్రచారంతో ఇద్దరు మంత్రులను కాంగ్రెస్ రంగంలోకి దింపింది. పార్టీ వీడకుండా ఉండేందుకు ఆయనతో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ సంప్రదింపులు మొదలుపెట్టారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ.. అసలు కాంగ్రెస్ నాయకులకు అన్యాయం చేయడంపై జీవన్ రెడ్డి కొంతకాలంగా బహిరంగంగానే అసమ్మతి తెలుపు తున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కూడా ఆయన అధిష్ఠానాన్ని కోరారు. కానీ హైకమాండ్ పట్టించుకోకపోవడంతో పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో సమావేశానికి రావాలని రాష్ట్ర ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆహ్వానించారు. కానీ మీనాక్షి నటరాజన్‌తో జరగాల్సిన మీటింగ్‌కు జీవన్ రెడ్డి గైర్హాజరయ్యారు. ఈ క్రమంలోనే జీవన్ రెడ్డి ఇంటికి ఉదయం మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వెళ్లారు. జీవన్ రెడ్డితో అల్పాహారం చేస్తూ ముచ్చటిస్తున్నారు. కాగా, రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా ఇవాళ కాంగ్రెస్ పార్టీ లేదని జీవన్ రెడ్డి అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ సమయంలో మీడియాను లోపలికి అనుమతించకుండా రహస్యంగా చర్చించారు. ఈ నెల 25వ తేదీన కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి రాజీనామా చేస్తున్నారని సమాచారం.

## మొయినాబాద్ ఫామ్‌హౌజ్ సీజ్

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి చెందిన మొయినాబాద్ ఫామ్ హౌస్ వ్యవహారం ఇప్పుడు పెను దుమారం రేపుతోంది. అజీజ్ నగర్‌లోని సర్వే నెంబర్ 177/33 పరిధిలో ఉన్న సుమారు 2.20 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఈ ఫామ్ హౌస్ పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అసైన్డ్ భూమిలో కట్టినట్లు రెవెన్యూ అధికారులు జరిపిన విచారణలో నిర్ధారణ అయ్యింది. మొయినాబాద్ పోలీసులు ఫామ్‌హౌస్‌ను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. డ్రగ్స్ పార్టీ నిర్వహించిన సమయంలో ఫామ్‌హౌస్‌లో జరిగిన పార్టీకి హాజరైన వారి విలాసవంతమైన వాహనాలను కూడా పోలీసులు సీజ్ చేశారు. ఈ ఫామ్‌హౌస్‌ను అసైన్డ్ భూమిలో నిర్మించినట్లు రెవెన్యూ అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. 2006లో ఈ భూమి రోహిత్ రెడ్డి తండ్రి విఠల్ రెడ్డి పేరుతో రిజిస్ట్రేషన్ అయినట్లు రికార్డులు చెబుతున్నప్పటికీ, భూభారతి రికార్డుల ప్రకారం అది జంగయ్య అనే వ్యక్తి పేరు మీద ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అసలు ప్రభుత్వానికి చెందిన అసైన్డ్ భూమిపై రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందనే అంశంపై ప్రస్తుతం రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం లోతుగా ఆరా తీస్తోంది. ఈ అక్రమ నిర్మాణంపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసిన రెవెన్యూ శాఖ, ఫామ్ హౌస్‌ను సీజ్ చేయాల్సిందిగా ఇప్పటికే అధికారులకు నివేదిక అందించింది. పోలీసుల విచారణలో భాగంగా ప్రస్తుతం ఈ ఫామ్ హౌస్ వారి కస్టడీలోనే ఉంది. అక్కడికి పార్టీ కోసం వచ్చిన వారి విలాసవంతమైన వాహనాలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం ఐదు లగ్జరీ కార్లను సీజ్ చేసి, ఆ సమాచారాన్ని కోర్టుకు నివేదించారు. పార్టీకి హాజరైన వారు తమ వాహనాలను అక్కడే వదిలేసి వెళ్లడంతో పోలీసులు వాటిని సీజ్ చేసి విచారణను వేగవంతం చేశారు. త్వరలోనే ఈ ఫామ్ హౌస్ సీజ్ ప్రక్రియ పూర్తయ్యే అవకాశం కనిపిస్తోంది.

# క్యాబినెట్ లోకి రాములమ్మ!

(మొదటి పేజీ తరువాయి)

పంచాయితీ ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలతో పార్టీలో ప్రక్షాళనకు దిగుతున్నారు. ఒక్క పార్టీ మాత్రమే కాదు ప్రభుత్వంలో కూడా ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తున్నారు. మంత్రివర్గంలో మార్పులపై కసరత్తు చేస్తున్నారు. ఇంకోవైపు తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మార్పు ఖాయంగా కనిపిస్తోంది. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఈ మార్పులు ఉండనున్నాయి. మరోవైపు తెలంగాణ క్యాబినెట్ లోకి విజయశాంతి ఎంట్రీ ఉంటుందన్న ప్రచారం పొలిటికల్ వర్గాల్లో నడుస్తోంది. ఆమెతో పాటు కొత్తగా ముగ్గురు క్యాబినెట్ లోకి రానున్నట్లు ప్రచారం సాగుతోంది. తెలంగాణలో అధికారంలోకి వచ్చి మూడేళ్లు అవుతున్న తరుణంలో ఈ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. కొంతమంది మంత్రుల మార్పు ఉంటుందన్న సంకేతాలు కూడా తెలంగాణ కాంగ్రెస్ నుంచి అందుతున్నాయి.

**మరో డిప్యూటీ సీఎం గా బీసీ నేత..**

తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఉన్నారు. డిప్యూటీ సీఎం గా భట్టి విక్రమార్క ఉన్నారు. అయితే డిప్యూటీ సీఎం గా మరో బీసీ నేతకు చాన్స్ ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఎమ్మెల్సీగా ఉన్న విజయశాంతిని గతంలో ఇచ్చిన హామీ మేరకు మంత్రివర్గంలోకి తీసుకుంటారని కూడా తెలుస్తోంది. పీసీసీ చీఫ్ గా ఉన్న మహేష్ గౌడ్ ను మంత్రివర్గంలోకి తీసుకొని.. పిసిసి అధ్యక్ష బాధ్యతలు మరొకరికి ఇస్తారని తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న క్యాబినెట్లో ఇద్దరి మంత్రులను తప్పించడం ఖాయం అని కూడా ప్రచారం జరుగుతోంది. ప్రస్తుత పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ ను మంత్రివర్గంలోకి తీసుకొని బీసీల కోటాలో డిప్యూటీ సీఎం హోదా కల్పిస్తారని కూడా టాక్ నడుస్తోంది.

**మహేష్ కుమార్ గౌడ్ కు ఛాన్స్..**

ప్రస్తుతం తెలంగాణ డిప్యూటీ సీఎం గా ఎస్సీ వర్గం నుంచి భట్టి విక్రమార్క ఉన్నారు. దామోదర్ రాజ నరసింహ, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ మంత్రులుగా కొనసాగుతున్నారు. బీసీల నుంచి పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, కొండ సురేఖలు ఉన్నారు. వీరితో పాటు మరొకరిని డిప్యూటీ సీఎం గా తీసుకుంటే బీసీలకు మరింత ప్రాధాన్యం ఇచ్చినట్లు అవుతుంది. ఒకవేళ టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మంత్రివర్గంలోకి తీసుకుంటే ఆయన స్థానంలో మరో నేతకు అవకాశం ఇస్తారు. ప్రధానంగా పొన్నం ప్రభాకర్ పేరు టిపిసిసి అధ్యక్షుడిగా వినిపిస్తోంది.

**విజయశాంతి కీలకం**

తెలుగు చిత్ర పరిశ్రమలో విజయశాంతి తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు. లేడీ సూపర్ స్టార్ గా ఎదిగారు. ప్రారంభంలో కెసిఆర్ తో తెలంగాణ ఉద్యమంలో బలంగా పనిచేశారు విజయశాంతి. తరువాత అదే కెసిఆర్ తో విభేదించి బిజెపి, కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిపోయారు. ప్రస్తుతం కాంగ్రెస్లో ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. ఆమెను మంత్రివర్గంలోకి తీసుకుంటే కీలక మంత్రిత్వ శాఖను అప్పగిస్తారని తెలుస్తోంది. అదే జరిగితే తెలంగాణ రాజకీయాల్లో విజయశాంతి మరోసారి కీలకం అవుతారు.

## గో సంరక్షకుడు చంద్రశేఖర్ మృతి

**లక్నో, ప్రభాత సూర్య :** ఉత్తరప్రదేశ్‌లోని మథురలో శనివారంనాడు తీవ్ర ఉద్రిక్తత తలెత్తింది. గో సంరక్షకుడు చంద్రశేఖర్ మృతిని ఖండిస్తూ స్థానికులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. గోవుల స్మగ్లింగ్‌ను అనుమానించి ఒక ట్రక్కును వెంబడిస్తుండగా అది ఆయన బైకును ఢీకొట్టిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనలో ఫర్సా వాలే బాబాగా పేరున్న చంద్రశేఖర్ అక్కడికక్కడే మృతిచెందారు. దీంతో కోసి కలాన్ ఏరియాలో జాతీయ రహదారిని గో సంరక్షకులు దిగ్బంధించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ-ఆగ్రా రహదారిపై ఆందోళనలు చోటుచేసుకోవడంతో పెద్ద సంఖ్యలో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. అక్కడకు చేరుకున్న పోలీసులు, వారి వాహనాలపై ఆందోళనకారులు రాళ్లు రువ్వారు. పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. అయినప్పటికీ ఆందోళనకారులు రాళ్లు రువ్వడంతో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. ఆందోళనకారుల్ని పోలీసులు చెదరగొట్టే ప్రయత్నం చేశారు. అయితే నిరసకారులు తిరగబడడంతో.. ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటన జరిగిన ప్రాంతంలో పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు భారీగా మోహరించారు .ఘటనపై మథుర ఎస్-ఎస్పీ మాట్లాడుతూ, గోవులను స్మగ్లింగ్ చేస్తున్నారనే అనుమానంతో కంటైనర్ ట్రక్కును బాబా అడ్డుకున్నారని, దట్టమైన మంచు కారణంగా ఆయన బైక్‌ను ట్రక్కు ఢీకొందని తెలిపారు.

## దాడులతో దద్దరిల్లుతో పశ్చిమాసియా

నతాంజ్ అణు క్షేత్రంపై అమెరికా, ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడ్డాయని, అయితే రేడియోధార్మిక పదార్థాల లీకేజీ జరగలేదని, పరిసర ప్రాంతాల ప్రజలకు ఎలాంటి సమస్యా లేదని తెలిపింది నతాంజ్ క్షేత్రంపై ఇజ్రాయెల్, అమెరికా దాడులను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. అమెరికా, ఇజ్రాయెల్ అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం, ఇతర అణు భద్రత నిబంధనలు, అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించాయని పేర్కొంది. నేరపూరిత చర్యల్లో భాగంగానే నతాంజ్ అణు కేంద్రంపై ఇజ్రాయెల్, అమెరికా దాడులు చేశాయని ఆగ్రహం వ్యక్తం చేసింది. యుద్ధం ప్రారంభమైన మొదటి వారంలోనే నతాంజ్ అణు కేంద్రంపై అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు దిగిన సంగతి తెలిసిందే .తాము జరిపిన దాడుల్లో ఇరాన్‌కు భారీ నష్టం వాటిల్లిందని, ఇక ఆ దేశానికి యురేనియం శుద్ధి, బాలిస్టిక్ క్షిపణుల తయారీ సామర్థ్యం లేదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు ప్రకటించారు. నెతన్యాహు ప్రకటించిన కొద్ది గంటల్లోనే నతాంజ్ అణు కేంద్రంపై దాడులు జరగడం గమనార్హం. నతాంజ్ అణు కేంద్రం టెహ్రాన్‌కు దాదాపు 220 కిలోమీటర్ల దూరంలో ఉంది.

## మొన్న భార్య ... నేడు భర్త ఆత్మహత్య

ఇల్లంతకుంట మండలం సీతంపేటలోని అత్తగారింట్లో ఉరివేసుకున్నాడు. కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం సీతంపేటకు చెందిన దివ్య(30)కు 2016లో దేసు చంద్రశేఖర్‌తో వివాహమైంది. ప్రస్తుతం వీరు కరీంనగర్‌లోని హనుమాన్‌నగర్‌లో ఉంటుండగా.. చంద్రశేఖర్ టూటౌన్‌లో ఎస్సైగా పనిచేస్తున్నాడు. వీరికి ఇద్దరు కొడుకులు.చంద్రశేఖర్ రోజుమాదిరిగా మంగళవారం ఇద్దరు పిల్లలను పాఠశాలలో వదిలి డ్యూటీకి వెళ్లాడు. కాగా దివ్య కొద్దిరోజులుగా కడుపునొప్పితో బాధపడుతున్నది. ఈ క్రమంలో మంగళవారం ఉదయం ఆమె గన్నేరుపూలు, ఆకులు మిక్సీ చేసుకొని తాగింది. విషయాన్ని తల్లిదండ్రులకు ఫోన్‌చేసి చెప్పింది. సమాచారం తెలిసిన భర్త దివ్యను హైదరాబాద్‌లోని హాస్పిటల్‌కు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందింది. కాగా, దివ్య మృతికి చంద్రశేఖర్ కారణమని.. ఆమె అంత్యక్రియల సందర్భంగా ఎస్సైపై సీతంపేట గ్రామస్తులు దాడి చేశారు. ఆ సమయంలో ఆ దాడిని దివ్య తండ్రి అడ్డుకోవడం గమనార్హం. ఈ క్రమంలో భార్య మృతిని తట్టుకోలేని చంద్రశేఖర్ ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న చంద్రబాబు కుటుంబం

అనంతరం వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తులకు చంద్రబాబు కుటుంబం స్వయంగా వడ్డించింది. దేవాన్ష్ పేరుతో ఒక్క రోజు అన్నదాన వితరణకు రూ.44 లక్షల విరాళం అందించారు. వెంగమాంబ సత్రం నుంచి పద్మావతి వసతిగృహానికి వెళ్తూ సీఎం మధ్యలో ఆగారు. లేపాక్షి కూడలిలో భక్తులతో మాట్లాడారు. ఓ చిన్నారిని ఎత్తుకుని ముద్దాడారు. భక్తుల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. అనంతరం తిరుమలలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. తితిదే ఆలయాలను అత్యంత ఆధునాతన ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. తిరుమలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా.. ముందస్తుగా గుర్తించి వెంటనే పరిష్కారం చూపే విధంగా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. భక్తులు క్యూలైన్లలోకి ప్రవేశించిన సమయం నుంచి.. శ్రీవారి దర్శనం పూర్తి చేసి తిరుగు ప్రయాణం అయ్యే వరకు.. వారికి అందుతున్న సౌకర్యాలను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షించాలన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుమలలో సామాన్య భక్తుడిలా మారిపోయారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆయన తన కాన్వాయ్‌ను పక్కన పెట్టి, తిరుమల వీధుల్లో కాలినడకన తిరుగుతూ భక్తులతో ముఖాముఖి మాట్లాడారు. భక్తుల కష్టసుఖాలను, టీటీడీ అందిస్తున్న సేవలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. తిరుమల ప్రసాదం విశిష్ఠతను కాపాడటమే తమ ప్రభుత్వ ప్రాధాన్యతని భక్తులతో అన్నారు. గతంతో పోలిస్తే లడ్డూ నాణ్యత, రుచి చాలా బాగుందని భక్తులు ముఖ్యమంత్రికి వివరించారు. దర్శనం కోసం వేచి ఉండే సమయాన్ని మరింత తగ్గించేలా చర్యలు తీసుకోవాలని పలువురు భక్తులు ఈ సందర్భంగా సీఎంను కోరారు. భక్తుల విజ్ఞప్తిపై స్పందించిన చంద్రబాబు, శ్రీవారి దర్శనాన్ని మరింత సులభతరం చేసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను వినియోగించబోతున్నామని వెల్లడించారు. టెక్నాలజీ సాయంతో క్యూ లైన్ల నిర్వహణను క్రమబద్ధీకరించి, భక్తులకు తక్కువ సమయంలోనే స్వామివారి దర్శనం కలిగేలా టీటీడీ చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. మరోవైపు.. తిరుమల పర్యటనను ముగించుకొని రోడ్డు మార్గాన మంత్రి లోకేష్, భువనేశ్వరి, దేవాన్ష్ రేణిగుంట విమానాశ్రయానికి బయలుదేరారు .

## శ్రమ ఫలితం మాది...శిలాఫలకాలు మీవా?

కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న, పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలను హరీశ్ రావు ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు.సిద్దిపేట జిల్లా నర్మెట్టలో 365 ఎకరాల విస్తీర్ణంలో రూ.300 కోట్లతో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. 'సీఎం రేవంత్ రెడ్డి రేపు ప్రారంభించే ఆయిల్ ఫ్యాక్టరీ 2021లోనే ప్రారంభించాం. ఈ ఆయిల్ ఫామ్‌కి ప్రాణాధారం కాళేశ్వరం ప్రాజెక్టు. కాళేశ్వరాన్ని కూలేశ్వరం అన్న రేవంత్ రెడ్డి తన వైఖరి మార్చుకోవాలి. కాళేశ్వరాన్ని అడ్డుకోవడానికి ఆయన అనేక ప్రయత్నాలు చేశారు. మొక్కవోని దీక్షతో పూర్తి చేసింది మేము. ఇప్పటికైనా కాళేశ్వరంపై చిల్లర మాటలు మానుకో అని హితవు చెప్పారు. ఆ ప్రాజెక్టు పూర్తి చేయడంలో అనేక విధాలుగా శ్రమ పడ్డాం. 20 కోట్ల లీటర్ల నీటి నిలువ సామర్థ్యం కలిగిన పాండ్ నిర్మించాం. మలేషియా టెక్నాలజీతో ఇండియాలోనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించాం అన్నారు. బీఆర్ఎస్ కృషి ఫలితమే ఆయిల్ ఫ్యాక్టరీ. దాన్ని ఈరోజు రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారు. సెంట్రల్ డ్రగ్ స్టోర్, జిల్లా జైలు, ఆయుష్ ఆస్పత్రి, రెండు పీహెచ్సీలు నేను ఆరోగ్య శాఖ మంత్రిగా ఉండగా మంజూరు చేసి పూర్తి చేసినవి. వీటికి మీరు శిలాఫలకం వేసుకుని ప్రారంభిస్తున్నారు. ఇందులో మీరు చేసిందేమీ లేదు. మేము ఆలయాలు, విద్యాలయాలు, రిజర్వాయర్లు, జైళ్లు నిర్మించాం. రూ.78కోట్లతో 30 ఎకరాల్లో జిల్లా జైలు నిర్మించాం. కట్టించింది మేము, శిలాఫలకం మీరు వేసుకున్నారు. చేసుకో నాకేమీ ఈర్ష్య లేదు. కానీ శ్రమ ఎవరిది, శిలాఫలకం ఎవరిది?. కనపడిన ప్రతి దేవుడు మీద ఒట్టుపెట్టి రుణమాఫీ అన్నారు.. అది ఇప్పటికీ కాలేదు. సిద్దిపేట జిల్లాలో 22వేల మంది రైతులకు రూ.300కోట్ల రుణమాఫీ పెండింగ్‌లో ఉంది. ఒక నర్మేట్టలోనే 350మంది రైతులకు రుణమాఫీ కాలేదు. మా నియోజకవర్గంలో రుణమాఫీ అయ్యింది 48 శాతం, కానిది 52 శాతం. మూడు పంటలకు రైతు బంధు ఎగ్గొట్టారు. రేపు ఏ రైతు బంధు ఇస్తున్నారో రేవంత్ తెలపాలని డిమాండ్ చేశారు. పంటల బీమా రెండున్నర ఏళ్లుగా చేయలేదు. నష్టపోయిన రైతులకి ఒక్క రూపాయీ పరిహారం ఇవ్వలేదు. వడగళ్ల బాధిత రైతులకు నిధులు విడుదల చేయాలి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఏ ఒక్క పనీ సిద్దిపేటకు ఇవ్వలేదు. సిద్దిపేటలో జరుగుతున్న రూ.1071 కోట్ల పనులనూ అర్థాంతరంగా రద్దు చేశారు. ఆ నిధులు వెంటనే పునరుద్ధరించాలి. ప్రభుత్వ వెటర్నరీ కాలేజీ, రంగనాయకసాగర్ టూరిజం, శిల్పారామం, స్పోర్ట్స్ స్టేడియం ఇలా అనేక పనులు రద్దు చేశారు. వీటిలో కొన్నిటిని కొడంగల్?కు రేవంత్ ఎత్తుకుపోయారు. ఇది ఒక ముఖ్యమంత్రి చేయాల్సిన పనేనా?. ఏ ముఖం పెట్టుకుని సిద్దిపేటకు వస్తున్నారు. మీరు రద్దు చేసిన గొప్పలు చెప్పుకోవడానికి వస్తున్నావా?' అంటూ ప్రశ్నించారు.

# ప్రజలే మా బలం ప్రజల కోసమే మేము




ప్రజల మన్నన పొందేవిధంగా మా పాలన ఉంటుంది.

మునిసిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

మున్సిపాలిటీలోని రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉంచాలి

నర్సరీ, డంప్ యార్డ్ మరియు పార్కులను సందర్శించిన మున్సిపల్ చైర్మన్

**ప్రభాత సూర్య చండూరు ప్రతినిధి:** చండూరు మున్సిపాలిటీలోని మెయిన్ రోడ్ ఇటీవల పూర్తయినది. రోడ్డుకి ఇరువైపుల షాప్ ల వెంట మెట్లను మరియు ర్యాంపులను నిర్మించుకోకుండా మట్టిని పోసు కొన్నారు. ఇట్టి మట్టిని తొలగించి మెట్లను, రాంపులను ఒక ఫీట్ లోపు వచ్చే విధంగా కట్టుకోవాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ మరియు కౌన్సిలర్ లు ప్రతి షాప్ తిరిగి షాపు యజమానులకు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ చండూరు మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచుతూ, సుందరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంగా ప్రజల వద్దకే వెళ్లి, పరిసరాలను ఎవరికివారు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేస్తున్నామన్నారు. షాప్ ల వద్ద అందరూ డస్ట్ బిన్నులను ఏర్పాటు చేసుకోవాలని, చెత్తను డస్ట్ బిన్నులలో మాత్రమే వేసి మున్సిపాలిటీ ట్రాక్టర్ వచ్చినప్పుడు వేయవలెనని కోరారు. ప్రతి షాప్ ముందు యజమానులు ఎవరికి వారు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. అదేవిధంగా నంది హోమ్స్ లోని నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. వర్షాకాలంలో మున్సిపాలిటీ ప్రజలకు మొక్కల్ని ఇచ్చి, పెంచే విధంగా కృషి చేస్తామన్నారు. డంప్ యార్డును మరియు అంబేద్కర్ పార్క్,నేతాజీ పార్కులను సందర్శించి, మునుగోడు రోడ్ లో ఉన్న నేతాజీ పార్క్ ను మున్సిపాలిటీ ప్రజలు వాకింగ్ చేయడానికి ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బూతరాజు దశరథ,కోడి సుష్మా వెంకన్న, బుషిపాక వాసు, కటకం రమేష్, కల్లెట్ల మారయ్య, ఐతరాజు మల్లేష్, బోడ వెంకటేశం, సరికొండ వెంకన్న, బోడ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలను, వ్యవసాయ కూలీలను మోసం చేస్తున్న కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా




**భువనగిరి, మార్చి 21(ప్రభాత సూర్య):**పేదలపైన, వ్యవసాయ కూలీల పైన అనేక భారాలను మోపుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, బడ్జెట్లలో తగిన నిధులు కేటాయించకుండా కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ విమర్శించినారు. శనివారం భువనగిరిలోని సుందరయ్య భవనంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ దేశంలోని గ్రామీణ ప్రాంత పేదలకు, వ్యవసాయ కూలీలకు కీలకంగా ఉపయోగపడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసి పేరు మార్చి, బడ్జెట్లో నిధులు కోత విధించి అనేక భారాలు మోపారని విమర్శించారు. అదే బాటలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో పేదలను, కూలీలను విస్మరించిందని తెలిపారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే పరిపాలన లక్ష్యం అనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొటేషన్ చెప్పి బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి అందుకు భిన్నంగా బడ్జెట్ ను ప్రతిపాదించారని విమర్శించారు. ఆరు గ్యారెంటీల అమలుకు ఎలాంటి నిర్దిష్టమైన ప్రతిపాదనలు లేవని పేర్కొన్నారు. విద్యా, వైద్యం, ఉపాధి లాంటి కీలకమైన రంగాలకు తగిన నిధులు కేటాయించలేదని తెలిపారు. సంక్షేమ రంగాలకు పెద్ద ఎత్తున కూత పెట్టారని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్ లో ఉపాధి హామీ పథకానికి 40 శాతం నిధులు కేటాయించలేదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగులో ఉన్న ఇండ్లకు, కొత్త ఇందిరమ్మ ఇండ్ల కోసం ఒక్క పైసా కూడా ఈ బడ్జెట్లో చూపలేదని విమర్శించారు. భూమిలేని వ్యవసాయ కూలీలను ఆదుకుంటామని హామీలు చెప్పిన ఈ ప్రభుత్వం కేవలము రూ. 6 కోట్లు కేటాయిస్తే భూమిలేని కుటుంబాలకు రూ.12 వేలు చొప్పున ఎన్నడూ ఇయ్య గలరని ప్రశ్నించారు. కౌలు రైతులను విస్మరించారని, భూ నిర్వాసితులను ఆదుకోవడం, పునరావాసం కల్పించడం, భూమి మీద ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కూలీలకు కూడా ప్యాకేజ్ గురించి కనీసం ఈ బడ్జెట్లో ప్రస్తావించలేదని అన్నారు. ఈ విధంగా అన్ని వర్గాలను రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం విస్మరించిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ వ్యవసాయ కూలీలు, పేదలు సంఘటితంగా ఐక్యంగా ఉద్యమించాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల పెంటయ్య, గంగాదేవి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు సిరిపంగి స్వామి, సల్లూరి కుమార్, కూకుట్ల చొక్కాకుమారి, కమిటి సభ్యులు అందెల జ్యోతి, దొడ్డి బిక్షపతి, కొండపురం యాదగిరి, మెతుకు అంజయ్య, బొల్లెపల్లి కిషన్, కొమ్ము అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆవుల రాజు రెడ్డి చేతుల మీదుగా ఎల్ఓసి అందజేత



**ప్రభాత సూర్య నర్సాపూర్ మార్చి 21:** మండల పరిధిలోని గుండ్ల మాచునూర్ గ్రామానికి చెందిన సాయమొల్ల అక్షిత్ అనారోగ్యానికి గురి కావడంతో ఆయన వైద్య ఖర్చులకోసం కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 2,50,000 రూపాయల ఎల్ఓసిని శుక్రవారం నాడు అందజేశారు. అనారోగ్యానికి గురైన నిరుపేదలు ఆస్పత్రులలో లక్షల రూపాయలు పెట్టుకోలేని స్థితిలో ఉండడంతో ప్రభుత్వం వారి వైద్య ఖర్చులకోసం చేపడుతున్న ఈ కార్యక్రమం ఎంతోమంది పేదల ప్రాణాలను కాపాడినన్నారు. అందులో భాగంగానే సాయమొల్ల అక్షిత్ కోసం రెండు లక్షల 50 వేల రూపాయలు ఎల్ఓసి ఇవ్వడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణ గుండ్ల మాచునూర్ సర్పంచ్ శ్రీహరి, నాయకులు సేరి వెంకటేశం, బాలరాజ్, కొన్నాల వెంకటేశం ఏమే హకీమ్, సాయికుమార్,

# ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నేత నల్లమోతు సిద్ధార్థ




**మిర్యాలగూడ మార్చి 21:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ పట్టణంలో రంజాన్ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ పట్టణం బంగారిగడ్డ ఈద్గా, అవంతిపురం ఈద్గాలను శనివారం ఈద్గా వద్ద ప్రార్థనలు ముగించుకొని వస్తున్న మైనారిటీలను సాదరంగా వారిని ఆలింగనం చేసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నల్లమోతు సిద్ధార్థ మాట్లాడుతూ గంగా–జమునా తెహజీబ్‌కు నిదర్శనం మిర్యాలగూడలో అన్ని మతాల వారు సోదరభావంతో మెలగడం సంతోషకరం. పండుగ ప్రతి ఇంట్లో సుఖశాంతులను నింపాలని ఆశిస్తున్నానన్నారు. కార్యక్రమంలో అన్నభీమోజు నాగార్జునచారి, ఎండి.మగ్దుం పాషా, ఎండి.ఇలియాస్ ఖాన్, ఎండి.మాజీద్, ఎండి.షోయబ్, వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు పూనాటి లక్ష్మీనారాయణ, గుడిసె దుర్గాప్రసాద్, సుధాకర్, భూక్య రాంబాబు, సందేశి అంజన్ రాజు, రామావత్ చంటి నాయక్, తిరుపతినాయుడు, తిరుమలగిరి వజ్రం, వద్దేపల్లి శ్రీనివాస్, జన్నపాల కిరణ్, మన్నెం శ్రీనివాసరెడ్డి, గంటా శ్రావణ్రెడ్డి, వల్లంపల్లి వినోద్ కుమార్, గుడిగుంట్ల గణేష్ కుమార్, తీరంశెట్టి కోటేశ్వరరావు, సాదినేని శ్రీనివాసరావు, షేక్ ఫయాజ్, లాలూనాయక్, పందిరి వేణు, తుమ్మల ఫణికుమార్, పరిమి రామావతారం, గంగుల బిక్షం యాదవ్, షేక్ మస్తాన్, చాంద్ పాషా, దైద సత్యం, ఎక్క మనిదిప్, ఆయిల్ శ్రీను, కోల రామస్వామి, గయాస్, ఆలిం, గోపి, పాషాభాయ్, చావుష్ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గతంలో పేపర్ ప్రకటనలకే బడ్జెట్లు...

- బడ్జెట్ కేటాయింపులో రజకులకు మొండిచెయ్యి ? గోపి రజక
- తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి
- వెయ్యిలలో పెండింగ్ విద్యుత్ బిల్లులు... అయ్యో మయంలో వృత్తిదారులు
- 2018 , 2019 ,2025 బడ్జెట్లు పేపర్ ప్రకటనలకే పరిమితం
- ముఖ్యమంత్రి రజకులకు ఇచ్చిన ఎస్సీ హామీని నెరవేర్చాలి



**హబ్సీగూడ, మార్చి 21(ప్రభాత సూర్య ):** రేవంత్ సర్కార్ చేతివృత్తిదారులకు 12500 కోట్ల బడ్జెట్ కేటాయించినప్పటికి కులాల వారిగా రజకులకు బడ్జెట్ కేటాయించకపోవడం చాలా బాధాకరమని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ హబ్సీగూడ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2018 ,2019 రెండు బడ్జెట్లో 450 కోట్లు ,2025 బడ్జెట్లో 100 కోట్లు కేటాయించినప్పటికి లబ్ధిదారులకు కాని పెండింగ్ విద్యుత్ బిల్లులు చెల్లించకపోవడంతో విద్యుత్ అధికారులు వృత్తిదాలను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే విషయాన్ని బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ కి అనేక పర్యాయాలు కలిసినప్పటికీ బకాయిలు కేటాయించకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.కంప్యూటర్ యుగంలో ఊర్లలో ఇప్పటికి కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న రజక కుటుంబాలు పేదరికంలో కొట్టుమిట్టాడుతున్నాయని, చాలిచాలని బడ్జెట్ తో అభివృద్ధి కాలేరని, రేవంత్ సర్కార్ వచ్చి 30 నెలలు కావస్తున్నా రజక అభివృద్ధి పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. 2026 బడ్జెట్ సమావేశాల్లో రజక ఫెడరేషన్ కు వెయ్యి కోట్ల బడ్జెట్ కేటాయించి చైర్మన్ ను నియమించి రజకుల అభివృద్ధిని కాంక్షించాలని ప్రజా సంక్షేమ ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ అసెంబ్లీ సమావేశాల్లో 2016 డిసెంబర్ 26న ఇచ్చిన ఎస్సీ హామీని తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని ముఖ్యమంత్రి ని కోరుతున్నాం.

## ప్రమాదంలో మరణించిన కుటుంబానికి బియ్యం పంపిణీ మరియు ఆర్థిక సహాయం..



**ఆలేరు మార్చి 21 ప్రభాత సూర్య:** ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామంలో బోట్ల యాకుబ్ ప్రమాదం లో మరణించిన సందర్భంగా వారి కుటుంబానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత ఆధ్వర్యంలో ప్రగడ సామితి తెలియజేస్తూ వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది.అలాగే టంగుటూరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జుకంటి బాబు 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి ఎప్పటికి అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టంగుటూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బండి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కల్లెపు నరేష్, వార్డు సభ్యులు కల్లెపూ సుభాష్, సీనియర్ కార్యకర్తలు మద్దూరి ఐలయ్య, బండి ఉమేష్, ఎలగందుల వెంకటయ్య, బండి కుమార్, జన్నే శ్రీనివాస్, కల్లెపు సుధీర్, ఎలగందుల వెంకటేష్, మామిడిల భారత్, జోగు ప్రసాద్, భూపెల్లి భాస్కర్,శగా వెంకటేష్, కల్లెపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దురిశెట్టి యోగేశ్వరా చారి ( చిన్న ) జన్మ దిన వేడుకలు..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** మియాపూర్ డివిజన్ సభ్యులు న్యూ కాలనీ వాస్తవ్యులు దురిశెట్టి యోగేశ్వరా చారి ( చిన్న ) పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ లయన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు చక్రపాణి,భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, దోప్పలపూడి వినోద్ చౌదరి ,శ్రీను, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, మధుసూదన్ రెడ్డి, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము, శ్యాంసుందర్ రెడ్డి, నరేష్, వెంకట్ లు దురిసెట్టి యోగేశ్వర చారి ( చిన్న )పుట్టినరోజు సందర్భంగా మన డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తో కలిసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ కేక్ కట్ చేయించి సాంప్రదాయ శాలువాతో ఆయనను సత్కరించడం జరిగింది.





## శిల్పారామంలో అలరించినా భరతనాట్య ప్రదర్శనాలు.....

**మాదాపూర్ ప్రభాత సూర్య :** శిల్పారామం మాదాపూర్ లో రెండు రోజులు శ్రీమతి అంజనా చౌదరి ఆధ్వర్యం లో సృజన ఉగాది సంబరాలు 2026 ఉత్సవాలను నిర్వహించారు. శనివారం శ్రీమతి డాక్టర్ శేషులత విశ్వనాథ్ సంగీత గాత్ర కచేరి అలరించింది. శ్రీమతి మాధవి లత శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో పుష్పాంజలి, మూషిక వాహన, గురు బ్రహ్మ, విన్నపాలు, గరుడ గమన, వీణ పుస్తక దారిని, నటేశ కౌతం, గణపతి స్తుతి మొదలైన అంశాలను శ్రీనిక, శ్రీ శరణ్య, అవంతి, సాయి స్నేహ, శ్రీనిత, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్





**పటాన్చెరు, మార్చి 21,ప్రభాత సూర్య :** మండలం లోని ముస్లింలు అత్యంత పవిత్రంగా నిర్వహించుకునే రంజాన్ పర్వదినం వేడుకల్లో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. పటాన్చెరు పట్టణంలోని వివిధ ఈద్గాల వద్ద నిర్వహించిన ప్రార్థనల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ సోదరుడు, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, కుమారుడు గూడెం విక్రమ్ రెడ్డి లు పాల్గొని, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## మియాపూర్ మెట్రో గ్రౌండ్‌లో క్రికెట్ పోటీలు: పాల్గొన్న అట్టేపల్లి రామప్రభు..



శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ మెట్రో గ్రౌండ్‌లో ఈనెల 20 నుండి 22 వరకు నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్ ను అట్టేపల్లి లక్ష్మీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ అట్టేపల్లి రామప్రభు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక యువతతో కలిసి ఉత్సాహంగా గడుపుతూ, క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. యువత క్రీడల్లో రాణించడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ అలవడుతుందని ఆయన పేర్కొన్నారు. క్రీడాకారుల్లో నూతనోత్సాహం నింపుతూ, వారికి తన పూర్తి మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా రామప్రభు హామీ ఇచ్చారు.

## అమ్మపాలెం సర్పంచ్ గాలిబ్ పాషా ఇంట్లో ఘనంగా రంజాన్ వేడుకలు



**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అమ్మపాలెం గ్రామ సర్పంచ్ షేక్ గాలిబ్ పాషా ఇంట్లో ఘనంగా రంజాన్ వేడుకలు నిర్వహించారు. నిజంగా బంగారం ప్రజలకు సేమియా ఖీరా పంపిణీ చేశారు. వార్డు సభ్యులు బానోతు పద్మ తేజావత్ అనూష చావగానీ త్రివేణి నాగేంద్రమ్మ శృతి నర్సింగి లాలయ్య పుప్పాల పూర్ణయ్య తేజావత్ పవన్ తేజావత్ రామ్మూర్తి బానోతు లాలమ్మ అలాగే గ్రామంలోని పెద్దలు నాయకులు యువకులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మపాలెం సర్పంచ్ గాలిబ్ పాషా కి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# పటాన్‌చెరు ఈద్గా వద్ద ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ జరుపుకున్న బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్

### అందరికీ పవిత్ర ఈద్ ఉల్ ఫితర్ పండుగ శుభాకాంక్షలు





**పటాన్చెరు, మార్చి 21,ప్రభాత సూర్య :** మండలం లోని పవిత్ర రంజాన్ మాసంలో నెల రోజుల పాటు భక్తి, నియమ నిష్ఠలతో ఉపవాస దీక్షలు ఆచరించి, ఆనందోత్సాహాలతో ఈద్ ఉల్ ఫితర్ పండుగను జరుపుకుంటున్న సందర్భంగా, పటాన్‌చెరు పట్టణంలోని ఈద్గా వద్ద బీఆర్ఎస్ నాయకులు, ఎం. డి. ఆర్.ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ ముస్లిం సోదరులను ఆప్యాయంగా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ ముస్లిం సోదరులతో అలయ్ బలాయ్ చేసుకొని పరస్పర ప్రేమాభిమానాలు పంచుకున్నారు. అన్ని మతాల మధ్య సోదరభావం, పరస్పర గౌరవం పెంపొందించడం సమాజ ఐక్యతకు అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఆచరించిన ఉపవాసాలు, ప్రార్థనలు అల్లాహ్ స్వీకరించి, సమాజంలో శాంతి, ఐక్యత, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షించారు. అలాగే, పవిత్ర ఈద్ ఉల్ ఫితర్ పండుగ సందర్భంగా సమస్త ప్రజలకు బీఆర్ఎస్ నాయకులు, ఎం. డి. ఆర్.ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్. హృదయపూర్వక పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# ఈ నెల 25 న పెన్షనర్ల బ్లాక్ డే

### ఉద్యోగ పెన్షనర్లారా ఏకం కండి

### పన్నాల గోపాల్ రెడ్డి పెన్షనర్ల జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ/పెన్షనర్ల పట్ల తీవ్రవ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయి. సీపీసీ పేరుతో ఉద్యోగులనూ ఫైనాన్స్ యాక్ట్ 2025 ద్వారా పెన్షనర్లను విడదీసీ కటాఫ్ డేట్ 1-1-2026 కు ముందు రిటైరైన పాత పెన్షనర్లకూ నో పిఆర్సి నో డిఏ లంటుందీ మన మోడీ ప్రభుత్వం? తస్మాత్ జాగ్రత్త. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల పెన్షన్ రూల్స్ కు అతి ప్రమాదకరమైన తీవ్ర నష్టదాయక మైన ఫైనాన్స్ యాక్ట్ 2025 తెచ్చి మనందరినీ ఫూల్సు చేసీ ఈ సవరణ బిల్లును దొంగ చాటుగా ఆర్థిక బిల్లులో చొప్పించి పాస్ చేయించుకుందీ మన మోడీ ప్రభుత్వం. దీన్ని అమలు చేయడం ద్వారా సెంట్రల్ సివిల్ సర్వీస్ పెన్షన్ రూల్స్ 1-6-1972 నుండి అంటే 54 ఏళ్ల వెనక్కి వెళ్లే దారుణం పెనుప్రమాదం చోటు చేసుకుందీ. కేంద్రం ఈ చట్టం అమలు చేస్తే సీనియర్ పెన్షనర్లందరికీ రిటైరైన నాడే ఫిక్స్ చేయబడిన పెన్షన్ మాత్రమే తప్ప ఎలాంటి అప్ డేషన్ లేక హీనమైన అతి దారుణమైన జీవితం గడుపాల్సి వుంటుందీ. దీని మూలంగా మనం గత 70 ఏళ్ల పాటు తీవ్రంగా పోరాడి సాధించుకున్న హక్కులన్నీ బూడిదలో పోసిన పన్నీరే. అంతేగాకుండా పెన్షన్ దయా ధర్మం భిక్ష కాదూ ఉద్యోగులు తాము పనిచేసిన కాలంలో భవిష్యత్తు కోసం పొదుపు చేసుకున్న సొమ్ము. లాంటి తీర్పులన్నీ ఈ ఒక్క దెబ్బతో బూడిదలో పోసిన పన్నీరే. మనకు మిగిలేదీ కన్నీరే. 25-03-2026 బుధవారం ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే నిరసన ప్రదర్శన విజయవంతం చేద్దాం ఉద్యోగ పెన్షనర్లారా ఇకనైనా ఐఖ్యపోరాటాలు చేసీ అడ్డుకుందాం రండీ. మేనిఫెస్టోలు ప్రకటించిన ట్లుగా పెండింగ్ డిఏలు విడుదల చేస్తూ తక్షణమే నూతన పిఆర్సి ప్రకటించి తేదీ 01-7- 20 23 నుండి అమలు చేయాలని మార్చి 2024 నుండి పదవి విరమణ పొందిన ఉపాధ్యాయ ఉద్యోగులందరికీ తక్షణమే వారికి రావలసిన బకాయిలను విడుదల చేయాలి అని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నేత నల్లమోతు సిద్ధార్థ



**ప్రభాత సూర్య మాడుగుల పల్లి( మర్చి 21)ప్రతినిధి :** పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఈద్ ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ ఈద్గాలను సందర్శించారు. ఈద్గా వద్ద ప్రార్థనలు ముగించుకొని వస్తున్న మైనారిటీ సోదరులను సిద్ధార్థ సాదరంగా కలిసి, వారిని ఆలింగనం చేసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నల్లమోతు సిద్ధార్థ మాట్లాడుతూ "క్రమశిక్షణ, దానగుణం, సహనానికి ప్రతీక రంజాన్ పండుగ. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులందరికీ ఆ అల్లాహ్ దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను. గంగా-జమునా తెహజీబ్‌కు నిదర్శనమైన మన మిర్యాలగూడలో అన్ని మతాల వారు సోదరభావంతో మెలగడం సంతోషకరం. ఈ పండుగ ప్రతి ఇంట్లో సుఖశాంతులను నింపాలని ఆశిస్తున్నాను."ఈ కార్యక్రమంలో అన్నభీమోజు నాగార్జున చారి, ఎం.డి మగ్దుం పాషా, ఎండి ఇలియాస్ ఖాన్, ఎండి మజీద్, ఎండి షోయబ్, వార్డు కౌన్సిలర్లు వార్డు ఇన్చార్జిలు పూనాటి లక్ష్మీనారాయణ, గుడిసె దుర్గాప్రసాద్, లావూరి సుధాకర్, భూక్య రాంబాబు, సందేశి అంజన్ రాజు, రామావత్ చంటి నాయక్, తిరుపతి నాయుడు, తిరుమలగిరి వజ్రం, వడ్డేపల్లి శ్రీనివాస్, జన్నపాల కిరణ్, మన్నెం శ్రీనివాసరెడ్డి, గంటా శ్రావణ్ రెడ్డి, వల్లంపల్లి వినోద్ కుమార్, గుడిగుంట్ల గణేష్ కుమార్, తీరం శెట్టి కోటేశ్వరరావు, సాదినేని శ్రీనివాసరావు, షేక్ ఫయాజ్, లాలూ నాయక్, పందిరి వేణు, తుమ్మల ఫణి కుమార్, పరిమి రామఅవతారం, గంగుల బిక్షం యాదవ్, షేక్ మస్తాన్ ,చాంద్ పాషా, దైద సత్యం, ఎక్క మనిదిప్,ఆయిల్ శ్రీను, కోల రామస్వామి, గయాస్, ఆలిం, రాజబోయిన గోపి, మస్జిద్ కమిటీ అధ్యక్షులు పాషాభాయ్, చావుస్, సిద్ధార్థ వెంట స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.



## రంజాన్ వేడుకలో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 21(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో రంజాన్ పండుగ వేడుకలు శనివారం నిర్వహించారు. మత సామరస్యాన్ని పెంపొందించి ఐక్యతను చాటే పర్వదినం పవిత్ర రంజాన్ అని, రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేపట్టి అల్లాహ్కు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముస్లింలందరూ సుఖ సంతోషాలతో జీవించేలా ఆ అల్లాహ్ అనుగ్రహించాలని ఆకాంక్షించారు, ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు గౌస్ ఖురేషి, అబ్దుల్ భారీ, రహీం షరీఫ్, నయీమ్ షరీఫ్, 14వ వార్డు నెంబర్ హలీమా యూసుఫ్ ఖాన్, చిలువేరు అంజయ్య, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, గునిగంటి రాజు గౌడ్, మారగొని శంకర్ గౌడ్, లోకనాథం, అడ్డు, మహ్మద్ అర్షద్, ఇమ్రాన్, సాదక్, ఎండి విక్రమ్,ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.,

## రంజాన్ పండుగ ఘనంగా నిర్వహించారు

**పెగడపల్లి మార్చి 21 (ప్రభాత సూర్య):** రంజాన్ పండుగను ముస్లింలు పెగడపల్లి మండలంలో ఘనంగా నిర్వహించుకుంటారు పెగడపల్లి మండలం భారత రాష్ట్ర సమితి మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ హైదర్( షకీల్)బిసమ్రీన్ దంపతుల ఆహ్వానం మేరకు పెగడపల్లి మండల భారత రాష్ట్ర సమితి నాయకులు వారి స్వగృహమునకు వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.







## ఈద్గా ల వద్ద ప్రత్యేక నమాజ్ తర్వాత ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**మిర్యాలగూడ మార్చి 21:- (ప్రభాత సూర్య):** ఈదుల్ ఫిత్ర్ (రంజాన్ )పర్వదినం సందర్భంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మిర్యాలగూడ ముస్లింలతో కలిసి పట్టణంలోని బంగారుగడ్డ ఈద్గాహ్ లో నమాజ్ చేశారు. అనంతరం మిర్యాలగూడ మండలం అవంతిపురం ఈద్గాహ్ లో ప్రత్యేక ప్రార్ధనల అనంతరంఅందరిని ఆలింగనం చేసి ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహబూబ్ అలీ, డి.స్కైల్యాబ్ నాయక్, ఎండి. జానీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, మునిసిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి నవీన్, కౌన్సిలర్లు ఎండి.మొయిజ్, షేక్ అబ్దుల్లా, ఎండి. ఫారుక్, ఎండి.అయూబ్, గిరిధర్, బూడిద సైదులు, ఎ. మనోజ్, పట్టణ కాంగ్రెస్ నాయకులు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

## నల్గొండలో అత్యాధునిక సౌకర్యాలతో 'సన్ రైజ్ కార్ సర్వీసెస్' ప్రారంభం

**నల్గొండ ప్రభాకర్ సూర్య :** నల్గొండ పట్టణ కేంద్రంలోని అద్దంకి బైపాస్ రోడ్డులో వాహనదారుల సౌకర్యార్థం 'సన్ రైజ్ కార్ సర్వీసెస్' అత్యాధునిక మల్టీ బ్రాండ్ కార్ వర్క్ షాప్ అందుబాటులోకి వచ్చింది. చర్లపల్లి హైవే రోడ్డులోని టయోటా షోరూమ్ ఎదురుగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని నిర్వాహకులు శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వర్క్ షాప్ నిర్వాహకులు కాదరి శ్రీనివాస్, పి. ప్రవీణ్ మరియు కె. గణేష్ సంయుక్తంగా మాట్లాడుతూ నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్ల యజమానులకు నాణ్యమైన మరియు నమ్మకమైన సేవలను ఒకే చోట అందించాలనే లక్ష్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుత ఆధునిక కాలంలో వస్తున్న అన్ని ప్రముఖ కంపెనీల కార్లకు ఇక్కడ నిపుణులైన మెకానిక్ల ద్వారా తక్కువ ధరకే నాణ్యమైన సర్వీసింగ్ చేస్తామని వారు తెలిపారు. ముఖ్యంగా జనరల్ సర్వీస్‌తో పాటు బాడీ షాప్ పనులు, ఏసీ మరియు ఎలక్ట్రికల్ రిపేర్లు, అత్యాధునిక వాటర్ వాష్ సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా



ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతున్న దృష్ట్యా, ప్రత్యేకంగా ఈవీ సర్వీసింగ్ విభాగం కూడా ఏర్పాటు చేశామని వారు పేర్కొన్నారు. కేవలం సర్వీసింగ్ మాత్రమే కాకుండా పాత కార్ల కొనుగోలు, అమ్మకాలు మరియు ఎక్స్ఛేంజ్ సదుపాయం కూడా అందుబాటులో ఉందని, కస్టమర్ల సౌకర్యం కోసం కార్ల ఇన్సూరెన్స్ క్లెయిమ్స్ మరియు రెన్యూవల్స్ ప్రక్రియను కూడా ఇక్కడే పూర్తి చేసేలా ఏర్పాట్లు చేశామని వారు వివరించారు. అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణులతో తక్కువ సమయంలోనే మెరుగైన సేవలందిస్తామని, వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన లి డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, పోలీస్ సిబ్బంది

**మిర్యాలగూడ మార్చి 21:-( ప్రభాత సూర్య) :** మిర్యాలగూడ డివిజన్ లో రంజాన్ ఉపవాసాలు పూర్తి చేసుకుని ముస్లింలు ఈదుల్ ఫీత్ర్ నమాజ్ ను పట్టణంలోని బంగారుగడ్డ ఈద్గాహ్, మండలంలోని టీక్యతండా, అవంతిపురం ఈద్గాహ్ ల వద్ద వేలాది మంది ముస్లింలు శనివారం నిర్వహించారు. బంగారుగడ్డ ఈద్గాహ్ లో మౌలానా వలియుల్లా, టీక్య తండాలో మౌలానా మగ్దుం అక్బర్ మోహియుద్దీన్, అవంతిపురంలో ముఫ్తి ఇమ్రాన్ నమాజ్ చేయించారు. ఎలాంటి అవాంచనియ సంఘటనలు జరగకుండా డిఎస్పి కె. రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో ఒన్, టూ టౌన్, రూరల్ ఇన్స్పెక్టర్లు నాగభూషణరావు, సోమనరసయ్య, ప్రసాద్ లు బందోబస్తు నిర్వహించారు. ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎన్ ఎస్ పి కార్యాలయాలకు, 400 క్వార్టర్లకు ఇంటి నెంబర్ వేస్తున్న మున్సిపల్ సిబ్బంది

**మిర్యాలగూడ మార్చి 21:- (ప్రభాత సూర్య) :** మిర్యాలగూడ ఎన్ఎస్పి క్యాంపు కాలనీలో ని ఎన్ఎస్పి కార్యాలయాలు, క్వార్టర్లకు మునిసిపల్ సిబ్బంది ఇంటి నంబర్లు వేస్తున్నారు. సుమారు 1960లో నిర్మించిన



ఎన్ఎస్పి క్వార్టర్లకు అప్పటి గ్రామపంచాయతీ గాని మునిసిపల్ అధికారులు డోర్ నంబర్ ఇవ్వ లేదు. ఎన్ఎస్పి క్యాంపులో సుమారు 400 (క్వార్టర్లు)భవనాలున్నాయి. వాటిలో కార్యాలయాలు, ఎ టైపు, బి టైపు, సి టైపు, ఎఇ టైపు క్వార్టర్లున్నాయి. వాటన్నిటికీ టోకుగా ఆస్తి పన్ను మున్సిపాలిటీకి నిధులు ఉన్నప్పుడు నీటిపారుదల శాఖాధికారులు చెల్లించారు. కొన్నాళ్ళుగా కోట్ల రూపాయలు ఆస్తి పన్ను చెల్లించక పోవడంతో మునిసిపల్ అధికారులు ఎన్ఎస్పి అధికారులకు చెల్లించాలంటూ నోటిసులిచ్చారు. అయిన స్పందన కానరాక పోవడంతో నివాస క్వార్టర్ వారీగా డోర్ నంబర్లు మునిసిపల్ సిబ్బంది వేయడం ప్రారంభించారు. ఇక క్వార్టలకు ఆస్తిపన్ను వేసి వసూలు చేసేందుకు మునిసిపల్ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. డోర్ నెంబర్ వారీగా నివాసం ఉన్న వారు చెల్లిస్తారా లేక ఎన్ఎస్పి అధికారులు చెల్లిస్తారా లేక క్వార్టర్స్ లో నివాసం ఉన్న వారు చెల్లిస్తారా స్పష్టం చేయలేదు.

## పెండింగ్ బిల్లులు పిఆర్సీ ప్రస్తావన లేకపోవడం విచారకరం

### ఉద్యోగుల ఆరోగ్య పథకం క్రింద ఉచిత వైద్యం స్వాగతిస్తున్నాం

### టిఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్

**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి):** 2026 - 27 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన రూ 3,24,234 కోట్ల బడ్జెట్ లో విద్య, మానవ వనరులకు కేటాయించింది 26,674 కోట్లు మాత్రమే. ఇది మొత్తం బడ్జెట్లో 8.2%. ఉదయం అల్పాహారం, ఇంటర్ వరకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఆహ్వానించిందగిందే. గత సంవత్సరం కంటే రూ 3,566 కోట్లు అదనంగా కేటాయించినప్పటికీ పెంచిన మొత్తం బ్రేక్ ఫాస్ట్ ఇంటర్ వరకు మధ్యాహ్న భోజన పథకం విస్తరణ తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు కోసమే సరిపోవచ్చు. అన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల గురించి మధ్యాహ్న భోజనం నాణ్యత పెంపు గురించి అదనపు నిధుల కేటాయింపు ప్రస్తావన లేదు. గత సంవత్సరం 7.58 శాతం కేటాయించగా ఈ సంవత్సరం 8.22 శాతం కేటాయించారు. విద్యకు 15% కేటాయిస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్న హామీ వరుసగా 3వ బడ్జెట్లో కూడా నెరవేరలేదు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ను సమీక్షించి కనీసం 15% కేటాయించాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేస్తున్నది.ఉద్యోగుల ఆరోగ్య పథకానికి అయ్యే ఖర్చు మొత్తం రూ 1056 కోట్లు రాష్ట్ర ప్రభుత్వమే భరించి ఉద్యోగులకు పెన్షనర్లకు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు డిజిటల్ హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలని ప్రభుత్వం నిర్ణయించదాన్ని స్వాగతితీస్తున్నాం. అదే సందర్భంలో తెలంగాణ రెండో పీఆర్సీ అమలు గురించి గానీ అదనపు నిధుల కేటాయింపు గురించి గానీ బడ్జెట్ లో మాట మాత్రంగానైనా ప్రస్తావించకపోవడం ఉద్యోగ ఉపాధ్యాయులను నిరాశపరిచింది.





## ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా హెల్త్ క్యాంప్

**నల్గొండ ప్రభాత సూర్య :** నిరుపేదల ఆరోగ్యానికి భరోసా ఇచ్చేలా ఉచిత వైద్య శిబిరాలు దోహదపడతాయని ఆర్కే ఎస్(=ఖూ) ఫౌండేషన్ యాజ మాన్యం బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్, 10 వ డివిజన్ కార్పొరేటర్ పిల్లి కృష్ణమరాజు,పిల్లి శివకృష్ణ రాజ్ అన్నారు.యశోద హాస్పిటల్ మలకపేట,హైదరాబాద్, జిల్లా కేంద్రంలోని ప్రేరణ స్కూల్లో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని ప్రేరణ స్కూల్లో నిర్వహించిన శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. స్థానికంగా 10 వ డివిజన్ కార్పొరేటర్ కావడంతో వివిధ డివిజన్లో నుంచి తరలివచ్చిన ప్రజలు ఈ శిబిరంలో సేవలు పొందారు. వివిధ చెందిన ప్రత్యేక వైద్య నిపుణులు రోగులను పరీక్షించి సేవలందించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రోగుల తాకిడి నెలకొంది. దాదాపు 600 మందికి సేవ లందించిన వైద్యులు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ప్రధానంగా టుడీకో, కళ్ళ పరీక్షలు, స్త్రీలకు వైద్యం,మధుమేహం, హెచ్బీ, ఈసీజీ,బీపీ, షుగర్,పరీక్షలతో పాటు రక్త పరిమాణ శాతం తెలిపే పరీక్ష లను చేశారు. ప్రేరణ స్కూల్లో నిర్వహిస్తున్న యశోద హాస్పిటల్ మలకపేట ,హైదరాబాద్,పేదలకు సేవలందించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఈ శిబిరంలో ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ రెడ్డి ,సురేందర్ రెడ్డి ,బానోత్ రవి నాయక్, గంగరబోయిన వెంకన్న ,ఐతరాజు జానయ్య ,పుల్లెంల మహేష్,జ్యోతి ,కృష్ణ,అశోక్ రెడ్డి, నామ ప్రకాష్ ,వెంకటాచారి, బిజెపి ఇన్చార్జి కందుల శ్రీను, ఉమాదేవి టెక్నీషియన్, అశోక్ రెడ్డి సీనియర్ ఎగ్జిక్యూటివ్(పి ఆర్ ఓ)తదితరులు పాల్గొన్నారు.

## వావిల్లపల్లి లో మామిడి తోటకు నిప్పంటించిన ఆగంతుకులు: భారీగా నష్టం



**సంస్థాన్ నారాయణపూరశీ, మార్చి 21(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరశీ, మండలం వావిల్లపల్లి గ్రామానికి చెందిన రైతు శ్రీరాముల మైసయ్య మామిడి తోటను మధ్యాహ్నం సమయంలో గుర్తుతెలియని ఆగంతుకులు తగలబెట్టిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనలో తోటలోని అనేక మామిడి చెట్లు దగ్ధమై రైతుకు భారీ నష్టం వాటిల్లింది. సంవత్సరాల కష్టంతో పెంచుకున్న తోట ఒక్కసారిగా కాలిపోవడంతో రైతు కుటుంబం తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది, ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతు విలపించాడు.

## చిట్యాల పాల్ రాజ్ పదవి విరమణ మహోత్సవం




**నల్గొండ ప్రభాత సూర్య :** నల్గొండ పట్టణ కేంద్రంలో హైదరాబాద్ రోడ్డులో గల శనివారం పిస్తా హౌస్ లో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఏర్పాటుచేసిన వాలంటరీ పదవి విరమణ మహోత్సవ కార్యక్రమంలో సన్మాన గ్రహీత చిట్యాల రాజు పాల్ వారి సతీమణి రిబ్కా హెబ్స్ పాల్గొన్నారు. వీరికి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేను పేదరికంలో పుట్టి, పేదరికం ఒడిలో పెరిగి, చదివి కష్టపడి ఉన్నత లక్ష్యాన్ని సాధించి అనేక ఒడిదుడుకులలో విద్యుత్ రంగంలో ఉద్యోగాన్ని సాధించి 35 సంవత్సరాలు వృత్తిలో సేవలందించి వాలంటరీగా రిటైర్మెంట్ పొందుతున్నాను. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కొనసాగిస్తానని, నా యొక్క రిటైర్మెంట్ అనంతరం పేద ప్రజలకు సేవలు అందించి పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించే లక్ష్యంగా వారికి అండగా ఉంటానని భవిష్యత్తులో తెలిపారు. నేను ఎంతో కటిక పేద కుటుంబంలో పుట్టి ఈరోజు ఈ స్థాయి వరకు వచ్చానంటే అది కేవలం విద్య మాత్రమే విద్య ఉంటేనే విలువలు ఉంటాయి సమాజంలో గౌరవం దక్కుతాయని సూచించారు. నిర్లక్ష్యం వీడి మీ లక్ష్యాలను ఎంచుకొని ఉన్నత స్థితిలో ఉండాలని యువకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బావలు రిటైర్డ్ ఎంపీడీవో సుందర్ అబ్రహం, రిటైర్డ్ జేయల్ సుందర్, చిట్యాల రాజు, ఏం జి పి ఆర్ ఎఫ్ జి చిట్యాల విజయ్, లక్ష్మీ దీపక్ ఏ ఈ జిహెచ్ఎంసి హైదరాబాద్, నిషిత సుమాంజలి జూనియర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# గంగా జమూన తెహజీబ్ కు తెలంగాణ ప్రతీక

## మాజీ కోఆప్షన్ మెంబెర్ మొహమ్మద్ బషీర్ ఖురైషి






**అమీన్ పూర్ , మార్చి 21,ప్రభాత సూర్య :**మండలం లోని రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని అమీన్‌పూర్ మాజీ కో ఆప్షన్ మెంబర్ బషీర్ ఖురైషి అన్నారు.

**అమీన్‌పూర్..:** రంజాన్ పర్వదినం సందర్భంగా శనివారం కృష్ణారెడ్డి పెట్ ఈద్గాలో ముస్లిం సోదరులు నిర్వహించిన సామూహిక ప్రార్థనలలో బషీర్ ఖురైషి పాల్గొన్నారు.ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ ప్రార్థనలకు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాదిమంది తరలివచ్చి ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా బషీర్ అహ్మద్ అలీ ఖాన్ మాట్లాడుతూ నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో ప్రార్థనలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. రంజాన్ మాసంలో కుల మతాలకు అతీతంగా ముస్లింలకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం జరుగుతుందని గుర్తు చేశారు.రంజాన్ పండుగ లౌకికవాదానికి,మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయి' బషీర్ ఖురేషి చెప్పారు.గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని,ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని ఆయన గుర్తుచేశారు.రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని,ప్రజలంతా కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించేలా అల్లా దువా ఉండాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

**ముస్లింలకు ఐలాపూర్ మాణిక్ యాదవ్ రంజాన్ శుభాకాంక్షలు.**

రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరుల కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.దైవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి,సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఉపవాస దీక్ష ఆచరిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం సాయంత్రం నమాజ్ ఆచరించుకోవడానికి వెసులుబాటు కల్పించిందని అన్నారు.మసీదులు,ఈద్గాల అభివృద్ధికి,మరమ్మతులకు కెసిఆర్ ప్రభుత్వం నిధులు కేటాయించిందని గుర్తు చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదలకు దుస్తుల పంపిణీలతోపాటు ఇఫ్తార్ విందులు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు.వారితోపాటు మాజీ ఉపసర్పంచ్ మొహమ్మద్ ఫహీం,, ఖమర్ అంజద్, మోయిన్, షేక్ సలీం, ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, కాలనీవాసులు, మిత్రులు**



**కూకట్ పల్లి, మార్చి 21 (ప్రభాత సూర్య) :** వెంకటేశ్వర నగర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాపిరెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు పాపిరెడ్డి నగర్ లో గల రెడ్డి సంక్షేమ సంఘం లో అంగరంగ వైభవంగా జరిగింది. చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి జన్మదినం సందర్భంగా పాపిరెడ్డి నగర్ నుండి, ఇతర కాలనీవాసులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించి శ్రీధర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి 121 డివిజన్ మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా విచ్చేసి శ్రీధర్ రెడ్డిచే కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి, కూకట్ పల్లి నియోజక వర్గ డివిజన్ సీనియర్ నాయకులు, ఇతర కార్మిక సంఘాల సీనియర్ నాయకులు, మీడియా మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సోదరభావాన్ని, శాంతి సామరస్యాలను పెంపొందించే పవిత్ర పర్వదినం రంజాన్

**శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు**



**కూకట్ పల్లి, మార్చి 21 (ప్రభాత సూర్య) :** పవిత్ర మాసం రంజాన్ అని సోదర భావాన్ని శాంతి సామరస్యాలను పెంపొందింప చేస్తుందని శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం మత పెద్దల ఆహ్వానం మేరకు షంషీగూడ లోని ఈద్గా మైదానం లో జరిగిన నమాజ్ ప్రార్థనలలో (ఈద్ నమాజ్) పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈద్గా ప్రెసిడెంట్ సమ్మాద్, సెక్రటెరి షోకత్ అలీ మున్నా, కాజ మియా, షేక్ కాజా, ఎండీ గౌస్, షఫీ, ఇస్మాయిల్, మైనారిటీ మత పెద్దలు, ముస్లిమ్ సోదరులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నల్గొండలో మిన్నంటిన రంజాన్ సంబరాలు- జిల్లా గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ హాఫిజ్ ఖాన్

నల్గొండ పట్టణంలో రంజాన్ పండుగ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. నెల రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులు, ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ 'ఈద్ ముబారక్' చెప్పుకున్నారు. మంత్రి కోమటిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ హాఫిజ్ ఖాన్, మాట్లాడుతూ, రంజాన్ పండుగ క్రమశిక్షణ, దాతృత్వం మరియు సోదరభావానికి నిదర్శనమని కొనియాడారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి పండుగలు జరుపుకోవడం మన సంస్కృతి అని పేర్కొన్నారు.ఈద్గా వద్ద జరిగిన సామూహిక ప్రార్థనల అనంతరం ముస్లిం పెద్దలను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. "పవిత్ర రంజాన్ పండుగ అందరి జీవితాల్లో సుఖశాంతులు నింపాలని, అల్లాహ్ దీవెనలు అందరిపై ఉండాలని కోరుకుంటున్నాను అనంతరం అందరికీ తీపి పదార్థాలను పంపిణీ చేశారు.






## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల

**సౌభ్రాతృత్వం, ఐక్యతకు పిలుపునిచ్చిన ప్రభుత్వ విప్**

**ఆలేరు, మార్చి 21 (ప్రభాత సూర్య):** ఆలేరు మున్సిపాలిటీలో నిర్వహించిన రంజాన్ పర్వదిన వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించి, వారికి హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ సమాజంలో సౌభ్రాతృత్వం, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. అన్ని మతాల ప్రజలు కలిసి శాంతి, సామరస్యంతో జీవించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, కౌన్సిలర్లు జూకంటి సంపత్, పస్తం ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెస్ విజయకుమార్, ఎండి జైనుద్దీన్, ఎండి సలీం, ముదికొండ శ్రీకాంత్, ఆలేటి అనిల్, స్థానిక ప్రజాప్రతినిధులు, మతపెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## నామాపూర్‌లో సీతారామ కళ్యాణ మహోత్సవం







పెగడపల్లి మార్చి 21 (ప్రభాత సూర్య ) పెగడపల్లి మండలం నామాపూర్ లో సీతారామ కళ్యాణ మహోత్సవం ఈనెల 26 నుండి 28 వరకు ఏక చత్వా రింశ త్ (41)వ సీతారాముల కళ్యాణ మహోత్సవం బ్రహ్మశ్రీ శ్రీహరి మౌన స్వామి గీతా ధర్మ ప్రచార కేంద్రం రోటి గూడెం వారి దివ్య ఆశీస్సులతో తేదీ 26- 3 -గురువారం రోజున ఉదయం 10 గంటలకు స్త్రీమూర్తులచే కుంకుమార్చన మధ్యాహ్నం ఒంటిగంటకు అన్నదాన కార్యక్రమం తేదీ 27 -3 -2026 శుక్రవారం రోజున మధ్యాహ్నం 12 22 నిమిషములకు శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం తేదీ 28-3-2026 శనివారం రోజున ఉదయం 10 గంటలకు శ్రీ శ్రీ శ్రీ శ్రీహరి మౌన స్వామి రోటి గూడెం వారి ఆధ్వర్యంలో అష్టాదశ ( 18) హోమ గుండాలతో గీతా సంపూర్ణ హవానా యజ్ఞం పరమ పవిత్రంగా జరిపించబడును మధ్యాహ్నం రెండు గంటలకు అన్నదాన కార్యక్రమం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనవలెనని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ కమిటీ సభ్యులు తెలిపారు

## కామ్రేడ్స్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ ల సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట స్ఫూర్తితో..

**ఆలేరు మార్చి 20 పభ్రాత సూర్య:** కేంద్ర బీ జే పీ ప్రభుత్వ మతోన్మాద,ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా, ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధోన్మాద చర్యలకు వ్యతిరేకంగా భగత్ సింగ్ రాజ్ గురు సుఖ దేవ్ ల 95 వ వర్ధంతి సభలను ఘనంగా జరుపుదాంమారుజోడు సిద్దేశ్వర్, సాదుల శ్రీకాంత్ ,పీ వై ఎల్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు భారతీయులకు నిజమైన స్వాతంత్ర్యం,స్వేచ్ఛ, సమానత్వం కావాలని,రావాలని బ్రిటీషు సామ్రాజ్యవాద దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడి వీరమరణం పొందిన కామ్రేడ్స్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ దేవ్ ల సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట స్ఫూర్తి ఎన్నటికీ వృదాకాదని, చెరిగిపోదనివారు సాగించిన బ్రిటీష్ సామ్రాజ్యవాద వ్యతిరేక వీరోచిత పోరాటం స్ఫూర్తి తో నేడు ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ లు సాగిస్తున్న దాడులు,యుద్ధోన్మాద చర్యలకు వ్యతిరేకంగా,బీ జే పీ మతోన్మాద,ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని అందులో భాగంగానే కామ్రేడ్స్ భగత్ సింగ్ రాజ్ గురు,సుఖ దేవ్ ల 95 వ వర్ధంతి సభలను ఘనంగా జరుపాలని ప్రగతిశీల యువజన సంఘం (పీ వై ఎల్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారుజోడు సిద్దేశ్వర్,సాదుల శ్రీకాంత్ లు పిలుపు నిచ్చారు.శనివారం నాడు ఆలేరు పీ వై ఎల్ జిల్లా కేంద్ర కార్యాలయంలో పీ వై ఎల్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిద్దేశ్వర్,శ్రీకాంత్ లు మాట్లాడుతూ రైతాంగం,కార్మిక వర్గం,పేదలు,కష్టజీవుల బిడ్డలైన యువత సమాజంలో ఆదర్శంగా,స్ఫూర్తి దాయకంగా ఉండడం కోసం భగత్ సింగ్ లాంటి భరత మాత వీరపుత్రుల సాహసం,వీరత్వాన్ని పునికిపుచ్చుకొని నేడు బీ జే పీ మతతత్వ,మనువాద శక్తులు సాగిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ, ప్రభావవంతమైన ప్రగతిశీల




భావాలతో ప్రజలను మేల్కొల్పాలని అపుడే ప్రజలకు,కార్మికులకు,కష్టజీవులకు అండగా నిలబడినవారవుతారని గుర్తు చేశారు. నేడు ఇరాన్ పై అమెరికన్ సామ్రాజ్యవాదం సాగిస్తున్న యుద్ధం మూలంగా ప్రపంచ ప్రజలకు ముఖ్యంగా మధ్య ప్రాచ్యం లో ప్రజలకు తీరని బాధను కలిగిస్తుందని ఈ యుద్ధ మూలంగా భారతదేశంతో పాటు అనేక దేశాల ప్రజల పై ఆర్థిక ధరల భారాలు పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీ వై ఎల్ జిల్లా నాయకులు శికిలం వెంకటేష్, యెలగందుల సిద్దులు,ఆకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎందుకో గాని...!!

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 21(ప్రభాత సూర్య ):** ఎందుకో గాని ఎన్నికలు వస్తే చాలు ఏదో ఒకటి జరుగుతుంది ఎందుకు జరుగుతుందో ఎలా జరుగుతుందో తెలియదు కానీ ఇన్సిడెంట్ అయితే జరుగుతుంది ఏదో ఒక రకంగా ప్రమాద అంచుల్లోకి నెట్టబడుతుంది జన సమూహం బలి అవుతుంది అది యాదృచ్ఛికమా..!! ప్రమాదమా..!! అంతర్గతగా నడుస్తున్న ఉపాయమా..!! అర్థం కాని గందరగోళం దానికి తోడు సంక్షోభంలో పడుతున్న ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుంది అందులో భాగంగా మౌలిక సదుపాయాల అవసరాలు అమాంతం పెరుగుతాయి మళ్లీ ఆ సంక్షోభాన్ని చక్కదిద్దుతున్నట్టు రాజకీయ నాయకుల నాటకాలు కుట్రలు ఎత్తుగడలు పైఎత్తులు ఆపైన సానుభూతిని సృష్టించడం మళ్లీ ఓట్లు వేసేలా వ్యూహం రచించడం గద్దెనెక్కడము ఒకటి కాదు రెండు కాదు ఇలా దప్పాలు దప్పాలుగా జరుగుతూనే ఉంది గతాన్ని తిరిగి చూస్తే గాయమైన కావ్యాలు ఎన్నో కాటికి వెళ్లిన దేహాలు ఎన్నో ఇదే తంతు ఎందుకిలా అంటే సమాధానం మౌనం ఇవన్నీ జనాలు గమనిస్తున్నారా అనుకుంటే వాళ్లకు అంత తీర్కెక్కడిది అనిపిస్తుంది నిజమే పొద్దున లేస్తే నేటి తరం యువతరం, సమాజం మద్యం మత్తులో తుల్లుతున్నారు గంజాయి మత్తులో తేలుతున్నారు సోషల్ మీడియా రీల్స్ చూస్తూ



సోమరులుగా తయారవుతున్నారు మరికొందరు ఈ గజిబిజి లైఫ్ లో సంసారం, పిల్లలు అంటూ బరువు బాధ్యతలు మోస్తున్నారు వర్క్ బిజీ లో ఉండి ఎవరేమైతే నాకేంటి ఎవరు ఎటు పోతే నాకేంటి అనే స్వార్థం మత్తులో బతుకుతున్నారు మరికొందరు మౌనం వహిస్తూ చోద్యం చూస్తున్నారు తిరిగి అడగలేని ప్రశ్నించలేని పిరికితనంతో జీవిస్తున్నారు మరికొందరు మతం, కులం అంటూ మూఢనమ్మకాల మీద ఆధారపడుతూ భక్తి పరవశంతో ఊగిపోతూ తనకు తానుగా మోసం చేసుకుంటున్నారు నిజమేదో అబద్ధం ఏదో తెలుసుకోలేని పరిస్థితి ఏది నమ్మాలో ఏది నమ్మకూడదో ఆందోళనలో పడుతున్న జనం. జనాన్ని మభ్యపెడుతున్న రాజకీయ తంత్రం జపిస్తున్న జనం ఇవన్నీ ఏటి కోసమంటే ఓట్ల కోసమేనని చెప్పకనే చెప్పొచ్చు ఓట్ల రాజకీయమే నని తెలిసి తెలిసి బోర్ల పడడమని చెప్పొచ్చు మళ్లీ మనమే పాలన పగ్గాలు పట్టొచ్చని మోసపూరిత ప్రణాళికలు ఇవన్నీ చూస్తూ కూడా ఏం పట్టనట్టు ఏమి గమనించినట్టు తీరిక లేనట్టు ఉన్నామా అంటే ఉన్నాము అన్నట్టుగా ఉన్నాము తిన్నావా పన్నామా తెల్లారిందా అనే ఊహల్లో బతికేస్తూ ప్రపంచంతో సంబంధం లేదని బతుకుతున్నట్టుంది నేటి సమాజం పరిస్థితి. కాస్త ఆలోచిస్తే కాస్త గమనిస్తే వ్యత్యాసం తెలుస్తుంది లోతుగా పరిశీలిస్తే అర్థమవుతుంది అందుకే ఓ సమ సమాజమా మేలుకొని చూడు మేలిం బంగారం నువ్వే అవుతావు నిర్లక్ష్యం చేస్తే మొద్దు నిద్ర కూడా భయపెడుతుంది పురోగతి చేజారుతుంది అన్న సంగతి మర్చిపోవద్దు ఓ సమ సమాజమా..!!

బాలు కత్తుల



## సమైక్యతా సౌరభం... రంజాన్ సంబరం

### ముస్లిం సోదరులతో తుంబూరు దయాకర్ రెడ్డి ఆత్మీయ ఆలింగనం

**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి )** భారతీయ జీవన స్రవంతిలో అంతర్భాగమైన గంగా-జమునా తెహజీబ్‌కు నిలువుటద్దంగా, మత సామరస్యానికి మకుటాయమానంగా రంజాన్ పర్వదిన వేడుకలు శనివారం జిల్లా కేంద్రంతో పాటు ఏదులాపురం ప్రాంతంలో మిన్నంటాయి. ఈ సందర్భంగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆత్మీయతను చాటుతూ మద్దులపల్లిలోని షేక్ జానీ నివాసానికి ఖమ్మం నగరంలోని సీనియర్ నాయకులు ఎస్.కె. ఇమామ్ భాయ్ గృహానికి వెళ్లిన దయాకర్ రెడ్డి వారి ఆతిథ్యాన్ని స్వీకరించి ఈద్ ముబారక్ తెలియజేశారు. ఈ వేడుకల్లో ఏదులాపురం మున్సిపల్ చైర్మన్ పోకబత్తిని అనిత వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ కౌన్సిలర్ గొడ్డుగొర్ల కృష్ణకుమారి షేక్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న జర్నలిస్టులు




**ఆలేరు.21. ప్రభాత.సూర్య:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలేరు పట్టణంలో జర్నలిస్టుల కోసం ప్రత్యేక విందు కార్యక్రమం నిర్వహించారు. ఆలేరు పట్టణానికి చెందిన ప్రేమ సేవాసదనం చైర్మన్, సీనియర్ జర్నలిస్టు ఎండి కుర్షిద్ పాషా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ విశిష్టతను వివరించి, ఉపవాస దీక్షల ద్వారా ఆత్మశుద్ధి, సేవాభావం పెంపొందుతాయని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి జీవించడం అత్యంత అవసరమని, భారతదేశం లౌకిక రాజ్యంగా అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో ఉండటం గొప్ప సంప్రదాయమని అన్నారు.దేశ సమగ్రత, అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. మత, వర్గ భేదాలను పక్కనపెట్టి సామరస్య వాతావరణాన్ని కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ప్రాంతానికి చెందిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**మునుగోడు మార్చి 21:(ప్రభాత సూర్య):** మునుగోడు మండలం బట్ల కాల్వ గ్రామానికి చెందిన పులకరం వెంకన్న శుక్రవారం మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు రూ.10,000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో పాల్వాయి చెన్నారెడ్డి యసరాణి సైదులు నారగోని యాదయ్య నారగోని నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ యాక్సిడెంట్ ఇద్దరికీ గాయాలు



మునుగోడు మార్చి 21(ప్రభాత సూర్య ): రెండు బైకులు ఎదురెదురుగా డికొనడం వలన ఇద్దరికీ గాయాలు అయిన ఘటన మునుగోడులో చోటుచేసుకుంది..వివరాల్లోకి వెళితే మునుగోడు మండలం దుబ్బకాలువ గ్రామానికి చెందిన డి శ్రీను 50 సంవత్సరములు మరియు బి పూర్ణ 30 సంవత్సరములు ఇద్దరూ ఇంటికి వెళ్లే క్రమములో లక్ష్మీదేవిగూడెం మార్గ మధ్యలో రెండు బైకులు ఢీకొనడం వలన గాయాలు అయ్యావి .స్థానికులు వెంటనే 108కి సమాచారం అందించగా 108 సిబ్బంది ఈఎంటి గుంటి రమేష్ పైలట్ కె హృతిక్ ఘటన స్థలానికి చేరుకొని డి శ్రీను కు ప్రథమ చికిత్స అందిస్తూ మెరుగైన వైద్యం కోసం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం..



## ముస్లిం సోదరులు రంజాన్ పండుగను.ఘనంగా జరుపుకున్నారు



గట్టుపల్ ప్రభాత సూర్య మార్చి 21:నల్లగొండ జిల్లా గట్టుప్పల మండల కేంద్రంలో ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండగను ఈరోజు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ముస్లిం సోదరులందరూ కొత్త దుస్తులు ధరించి ఈద్గా మైదానానికి చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేసి, చిన్నలు పెద్దలు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ముఖ్య అతిథులుగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ నామని జగన్నాథం, ఉప సర్పంచ్ ఖమ్మం లక్ష్మయ్య, తేరటుపల్లి మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం, గ్రామ శాఖ అధ్యక్షులు సామల యాదయ్య,కాంగ్రెస్ నాయకులు దోర్నాల అంజయ్య, చల్లమల్ల వెంకటరమణారెడ్డి, దోర్నాల భరద్వాజ్,వార్డ్ సభ్యులు పెదగాని నరేందర్, హెడ్ కానిస్టేబుల్స్ వెంకటేశ్వర్లు, సుదర్శన్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులు విచ్చేసిన అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాహద్, పాషా, జలాలుద్దీన్, సోనా జానీ, ఖలీల్, నహీం, షౌకత్, ముస్తఫా,రబ్బాని,ఖాదర్, రహీం,ఇక్బాల్,అబ్బాస్, జాంగిర్ షరీఫ్, వాజిద్, ఆరిఫ్, మైనోద్దీన్, మదార్ తదితరులు పాల్గొన్నారు.



## చందా నాగభూషణం శోభారాణి దంపతులను సన్మానించిన అంజయ్యస్వామి....

**ఆలేరు మార్చి 21 ప్రభాత సూర్య...** సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ ఆర్యవైశ్య నాయకులు చందా నాగభూషణం శోభారాణి దంపతులను సన్మానించిన ఆధ్యాత్మిక వేత్త వాసవి ఉపాసకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చందా నాగభూషణం శోభారాణి దంపతులు సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని ఇటీవల ప్రజ్ఞాపూర్ శ్రీ పార్థీశ్వర స్వామి ఆలయంలో లక్ష రుద్రాభిషేకం కార్యక్రమం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని, లోక కల్యాణం కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి లక్ష రుద్రాభిషేకం అనంతరం లక్ష రుద్రాక్షలు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని వారికి చిరు సన్మానం చేసి యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ లడ్డు ప్రసాదం, కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రసాదం ,జ్ఞాపక అందజేయడం జరిగిందని, అన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి..భట్రాజులంటే చులకనేందుకు

- ముఖ్యమంత్రి భట్రాజు సంఘంపై చేసిన వాక్యాలను వెనక్కి తీసుకోవాలి
- భట్రాజు కులస్తుల ఆగ్రహ జ్వాలలు
- పండిత విద్వాంసులపై మీ ప్రతాపం ఎందుకు..?
- రాజకీయాల్లో చరిత్ర మార్చేది బీసీలే
- బీసీ అట్రాసిటీ చట్టం అమలు లోకి రావాలి
- భట్రాజు సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బొల్లెపల్లి సీతారామరాజు



**కూకట్ పల్లి, మార్చి 21 (ప్రభాత సూర్య) :** పండిత విద్వాంసులుగా నాటి రాజుల కాలం నుండి ఎంతో ప్రత్యేక స్థానంలో ఉంటూ చరిత్ర ఉన్న భట్రాజు కులస్తులు పవిత్రమైన పండితులుగా, ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ నాటి నుండి నేటి వరకు ఎంతోమంది నిరక్షరాసులకు విద్యాబుద్ధులు నేర్పి సన్మార్గంలో నడిపించిన తమ కులస్తులను కించపరిచే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఈనెల 19 న బిఆర్ఎస్ పాలన ను ఎండగట్టే క్రమంలో తమ కులస్తులను అవహేళన చేస్తూ కించపరిచే విధంగా మాట్లాడడం అహంకారపూరితమైన పాలనకు నిదర్శనమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర భట్రాజ సంఘం అధికార ప్రతినిధి బొల్లెపల్లి సీతారామరాజు, సంఘ పెద్దలు, కులస్తులు అభివర్ణించారు. సీఎం వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం ఒక ప్రైవేట్ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కుల పెద్దలతో కలిసి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 70 వేల మంది పైచిలుకు తమ భట్రాజు కులస్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా సీఎం.మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. తమ కులస్తులంటే అంత చిన్నచూపు ఎందుకని, మీ ఫలాలు ఏమైనా గుంజుకున్నామా అని సూటిగా ప్రశ్నించారు. బీసీ లపై కక్ష్యపూరితంగా వ్యవహరిస్తూ ఎందుకు చిన్నచూపు చూస్తున్నారని కాంగ్రెస్ పాలకుల తీరును ఎండగట్టారు. లైకులు కొడితే పది రూపాయలు, కామెంట్లు పెడితే వంద రూపాయలు, ప్రచారానికి వెళ్తే వెయ్యి అని.. ఆహోరాజా...ఓహోరాజా.. అంటుంటారని అంటూ తమ వ్యక్తిత్వాలను కించపరిచే విధంగా సీఎం.మాట్లాడడం ఎంతవరకు సమంజసమని వ్యాఖ్యానించారు. రెడ్డి ల కులస్తులను గూర్చి బీసీ బిడ్డలమైన మేము ఎక్కడ తక్కువ చేసి మాట్లాడిన దాఖలాలు లేవని గుర్తు చేశారు. మీకు ఓట్లు వేసి గెలిపిస్తే మా భట్రాజు కులస్తులను ఇంత అవమానపరుస్తారా..ఇది సబబు కాదని, యాస, భాషా రెండు మార్చుకొని సీఎం పద్ధతి ప్రకారంగా మాట్లాడాలని పునరుద్ఘాటించారు. సీఎం.అనుచిత వ్యాఖ్యలను శాసనమండలిలో భట్రాజు కులస్తుల ఆత్మ గౌరవాన్ని పెంచే విధంగా మాట్లాడాలని తెలంగాణ రాష్ట్ర రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు వారు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని బీసీల అభ్యున్నతికి కృషి చేస్తూ అండగా నిలబడతానని మల్లన్న హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి తరహాలో బీసీ అట్రాసిటీ కూడా అమలయ్యే విధంగా చట్టం రూపొందించాలన్నారు. సీఎం మాటలను వెనక్కు తీసుకొని వెంటనే క్షమాపణలు చెప్పాలని కులస్తులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. కలిసిన వారిలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు అంబటి బాపిరాజు, ప్రధాన కార్యదర్శి మూర్తి రాజు, యువ నాయకులు గాదెరాజు విజయ్, మేడ్చల్ జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి రాజు, శ్రీరామ్, కూరపాటి తదితరులు పాల్గొన్నారు.

# చిచ్చు పెట్టొద్దు



బాలీవుడ్‌హీరోయిన్లు యామీ గౌతమీ, కృతి సనన్‌మధ్య సోషల్‌మీడియా వేదికగా వివాదం తలెత్తింది. ఇటీవల జరిగిన 'జీ సినీ అవార్డ్స్' వేడుకలో ఉత్తమ నటిగా అవార్డు అందుకున్న కృతి సనన్ ఫొటోను యామీ గౌతమీ లైక్‌చేసింది. అయితే దీనిపై నెట్టింట పెద్ద దుమారమే రేపింది. ఈ వివాదం మరింత ముదురుతుండటంతో తాజాగా యామీ గౌతమీ క్లారిటీ ఇచ్చింది. 'నేను మరో నటిని తక్కువ చేసే విధంగా ఉన్న రీల్‌ను లైక్ చేశానని నా దృష్టికి వచ్చింది. నిజానికి ప్రతిరోజూ మమ్మల్ని వందలాది పోస్టుల్లో ట్యాగ్ చేస్తూ ఉంటారు. అవార్డు ఫంక్షన్ హడావిడిలో పొరపాటున ఆ వీడియోపై క్లిక్ అయి ఉండవచ్చు. అంతే తప్ప కావాలని చేసింది మాత్రం కాదు. నా కెరీర్‌లో ఎప్పుడూ ఇలాంటి చీప్ టెక్నిక్స్ వాడలేదు. నాకు అసలు పీఆర్ టీమే లేదు. అవార్డుల విషయంలో నా ఒపీనియన్ ఏంటో ఇప్పటికే చాలాసార్లు చెప్పేశాను. నేను ఎవరి మెప్పుకోసమే, గుర్తింపు కోసమో పనిచేయడం లేదు. నా పని మీద మాత్రమే నాకు నమ్మకం ఉంది. సోషల్ మీడియాలో వచ్చే గాసిప్స్ నమ్మవద్దు. క్లిక్‌బైట్ వార్తల కోసం గౌరవప్రదమైన నటీమణుల మధ్య చిచ్చు పెట్టొద్దు' అంటూ గౌతమీ వివరణ ఇచ్చింది.






# కథలో వయొలెన్స్ ఉంటే తప్పదు గురూ

'వయొలెన్స్ ... వయొలెన్స్ ... వయొలెన్స్ ... ఐ డోంట్ లైక్... ఐ అవాయిడ్... బట్.. వయొలెన్స్ లైక్స్ మీ... ఐ కాంట్ అవాయిడ్' అంటూ 'కేజీఎఫ్ 2' సినిమాలో యశ్ చెప్పిన పవర్‌ఫుల్ డైలాగ్స్ గుర్తుండే ఉంటాయి. ఇప్పుడు ఈ ప్రస్తావన ఎందుకంటే... ప్రస్తుతం తెరకెక్కుతోన్న సినిమాల్లో అధిక శాతం 'కాంట్ అవాయిడ్... కథలో వయొలెన్స్ ఉంటే తప్పదు గురూ' అన్నట్లుగా వయొలెన్స్ డామినేటెడ్ కథల్లో నటిస్తున్నారు కొందరు స్టార్స్. చిరంజీవి, ప్రభాస్, ఎన్టీఆర్, యశ్, నాని, విజయ్ దేవరకొండ, విశ్వక్ సేన్, అడివి శేష్, శర్వానంద్ వంటి హీరోలు వెండితెరపై వయొలెన్స్ చూపించనున్నారు. ఆ విశేషాలు ఏంటో ఓ లుక్కేద్దాం... చిరంజీవి వరుసగా యువ దర్శకులకు అవకాశం ఇస్తున్నారు. ఈ సంక్రాంతికి 'మన శంకర వరప్రసాద్‌గారు' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఆయన బ్లాక్‌బస్టర్ అందున్నారు. ఈ మూవీకి యువ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే. సంక్రాంతి బరిలో రిలీజైన ఈ చిత్రం భారీ విజయం సాధించి రూ. 300 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. 'మన శంకర వరప్రసాద్‌గారు' తర్వాత తన భుజానికి చిన్న సర్జరీ చేయించుకున్నారు చిరంజీవి. ఈ కారణంగా బాబీ దర్శకత్వంలో ఆయన హీరోగా నటించనున్న షూటింగ్ ఆరంభం కాలేదు. ప్రస్తుతం సర్జరీ నుంచి కోలుకున్న ఆయన బాబీ డైరెక్షన్‌లో రూపొందనున్న మూవీలో నటించేందుకు సిద్ధం అవుతున్నారు. ఇదిలా ఉంటే... మరో యువ దర్శకుడు, 'దసరా' మూవీ ఫేమ్ శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లోనూ చిరంజీవి ఓ మూవీ చేయనున్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ సుకుమార్ శిష్యుడిగా ఇండస్ట్రీకి పరిచయమైన శ్రీకాంత్ ఓదెల 'దసరా' మూవీతో నానీని ఫుల్ మాస్ లుక్‌లో చూపించి, హిట్ అందుకున్నారు. తొలి సినిమాతోనే రా అండ్ రస్టిక్ దర్శకుడిగా పేరు తెచ్చుకున్న ఆయన చిరంజీవితో సినిమా చేసే లక్కీ చాన్స్ అందుకున్నారు. అయితే ప్రస్తుతం నాని హీరోగా 'ది ప్యారడైజ్' అనే సినిమా చేస్తున్నారు శ్రీకాంత్. ఈ మూవీలోనూ ఫుల్ మాస్ లుక్‌లో కనిపించనున్నారు నాని. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ మూవీ ఆగస్టు 21న రిలీజ్ కానుంది.

# వెంకటేష్‌– అనిల్ రావిపూడి కాంబోలో మరో చిత్రం.



టాలీవుడ్‌లో విజయవంతమైన కాంబినేషన్‌లలో ఒకటిగా నిలిచిన విక్టరీ వెంకటేష్ అనిల్ రావిపూడి జోడీ మరోసారి ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే పలు విజయవంతమైన చిత్రాలను అందించిన ఈ కాంబినేషన్‌లో ఐదో సినిమాకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ ప్రాజెక్ట్‌కు వెంకటేష్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన ఎఫ్2,ఎఫ్ 3వంటి చిత్రాలు భారీ విజయాన్ని సాధించాయి. అలాగే సంక్రాంతికి వస్తున్నాం, మన శంకర వరప్రసాద్ గారు వంటి చిత్రాలు కూడా ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి. ఇప్పుడు అదే జోష్‌తో మరో ఎంటర్‌టైనింగ్ ప్రాజెక్ట్‌ను తెరకెక్కించేందుకు దర్శకుడు అనిల్ రావిపూడి స్క్రిప్ట్ పనుల్లో బిజీగా ఉన్నారు. ఈ చిత్రంలో ప్రత్యేక ఆకర్షణగా నందమూరి కళ్యాణ్ రామ్ ఒక కీలక పాత్రలో కనిపించనున్నారని సమాచారం. ఆయన పాత్ర కథలో కీలక మలుపు తిప్పేలా ఉంటుందని తెలుస్తోంది. వెంకటేష్ కళ్యాణ్ రామ్ కాంబినేషన్ ప్రేక్షకుల్లో ఇప్పటికే ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇక ఈ సినిమాలో వెంకటేష్ సరసన హీరోయిన్‌గా కీర్తి సురేష్ నటించనున్నట్లు తెలుస్తోంది. మహానటి చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్ ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కు సంతకం చేసినట్లు సమాచారం. అయితే కళ్యాణ్ రామ్‌కు జోడీగా నటించే హీరోయిన్ ఎంపిక ఇంకా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి సంగీతాన్ని భీమ్స్ సిసిరోలియో అందించనుండగా, సినిమాటోగ్రఫీ బాధ్యతలను సమీర్ రెడ్డి చేపట్టనున్నారు. నిర్మాణ బాధ్యతలను షైన్ స్క్రీన్స్ మరియు సురేష్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్వహించనున్నాయి. ప్రస్తుతం వెంకటేష్ నటిస్తున్న సినిమా పూర్తికాగానే ఈ కొత్త ప్రాజెక్ట్ షూటింగ్ ప్రారంభం కానుంది. జూన్ నెల నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలుపెట్టేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. సంక్రాంతి సెంటిమెంట్‌ను కొనసాగిస్తూ ఈ చిత్రాన్ని 2027 సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. అనిల్ రావిపూడి ప్రత్యేకమైన కామెడీ స్టైల్, వెంకటేష్ టైమింగ్ కామెడీకి తోడు కళ్యాణ్ రామ్ పాత్ర కూడా ఆసక్తికరంగా ఉండనుండటంతో ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# స్పెషల్ ఈవెంట్



'అమిగోస్' మూవీతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన కన్నడ కస్తూరీ ఆషికా రంగనాథ్.. ఫస్ట్‌సినిమాతోనే తెలుగు ప్రేక్షకుల మనసులను కొల్లగొట్టింది. ఆతర్వాత 'నా సామిరంగా' తో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది ఈ అందాల భామ. ఈ సంక్రాంతికి 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' చిత్రంతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. ప్రస్తుతం 'విశ్వంభర'తోపాటు 'సర్దార్ 2' వంటి భారీ ప్రాజెక్టుల్లో నటిస్తోంది. ఇక సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉండే ఈ బ్యూటీ.. తాజాగా 'ఫర్ ఏ వెరీ స్పెషల్ ఈవెంట్' అంటూ కొన్ని ఫొటోలని ఇన్‌స్టాగ్రామ్ లో పోస్ట్ చేసింది. చేతిలో తెల్లని గులాబీ, ముక్కుకు ముక్కెరతో గుండె గిల్లుతున్న ఈ అందాల భామ లేటెస్ట్ లుక్ ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ అవుతోంది. లెహంగాలో మెరిసిపోతున్న ఆషికా అందానికి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. 'అందమైన గులాబీ సంథింగ్ అమ్మడూ' అంటూ కామెంట్లతో ముంచెత్తుతున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.